## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :181 శుక్రవారం, జనవరి 31, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2

## భుజంగరావు, రాధాకిషన్‌రావుకు బెయిల్





ఫోన్‌ట్యాపింగ్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు

పలు షరతులు విధించిన న్యాయస్థానం

మరో నిందితుడు శ్రవణ్‌కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

## 'సుప్రీం' తీర్పుతో తెలంగాణకు నష్టం

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ధర్మాసనాన్ని ఆశ్రయించాలి

రాజ్యాంగ సవరణకు దక్షిణాది రాష్ట్రాలు ఒత్తిడి తేవాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు సూచన



# స్థానిక పోరుకు రెడీ!

### ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- వచ్చే నెల 2న కులగణన నివేదిక సబ్ కమిటీ చేతికి..
- దాన్ని పరిశీలించి 5న జరిగే కేబినెట్ భేటీకి అందజేయనున్న సబ్ కమిటీ
- కేబినెట్‌లో చర్చించి రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకునే చాన్స్
- 6 లేదా 7న అసెంబ్లీ ప్రత్యేక భేటీ నిర్వహించే యోచన
- బీసీ రిజర్వేషన్లను పెంచుతూ తీర్మానించి కేంద్రానికి పంపేందుకు ఏర్పాట్లు
- ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ కోసం సర్కారు ఆదేశాలు
- ఒక్క స్థానంలో 3 వేల నుంచి 4 వేల మంది జనాభా ఉండేలా పునర్విభజన
- ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఎస్ఈసీ



హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఫిబ్రవరి నెలాఖరులోగా లేదా మార్చి మూడో వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. మార్చి మొదటివారంలో ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. దీనితో వచ్చే నెల చివర్లోగానీ, ఆ రెండు పరీక్షల మధ్య సమయంలో (మార్చి 17, 18 నాటికి)గానీ ఎన్నికల ప్రక్రియ ముగించవచ్చని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెల 5న కేబినెట్ భేటీ ఉంటుందని, స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ కూడా తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మొదలైన నేపథ్యంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ చేపట్టవచ్చా అన్న సందేహాలున్నా.. ఆ కోడ్ స్థానిక ఎన్నికలకు

(మిగతా 2వ పేజీలో)

## ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్

# మంత్రి నారా లోకేశ్

- 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్
- ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య
- మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు
- దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు

'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే

(మిగతా 2వ పేజీలో)





## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు

స్టీల్ ప్లాంట్ ను నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని వ్యాఖ్య

మూడు నెలల్లోగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న కేంద్ర మంత్రి : కుమారస్వామి

## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత

కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం

అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక



# స్థానిక పోరుకు రెడీ!



అడ్డుకాబోదని ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ ఒకరు అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలకు సన్నాహాల్లో భాగంగానే సమగ్ర కుల సర్వే నివేదిక ఫిబ్రవరి 2న మంత్రివర్గ ఉప సంఘానికి చేరనుందని అధికారవర్గాలు తెలిపాయి. ఉప సంఘం ఆ నివేదికపై చర్చించి తగిన ప్రాధాన్యతాంశాలతో మంత్రివర్గానికి నివేదిక అందిస్తుందని వెల్లడించాయి. ఫిబ్రవరి 5న జరిగే కేబినెట్ భేటీలో ఉప సంఘం నివేదిక, బీసీ రిజర్వేషన్ల పెంపు, డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులపై చర్చించనున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 6 లేదా 7వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించనున్నట్టు సమాచారం.

### ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదలు

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు మొదలుపెట్టాయి. రెవెన్యూ మండలాల పరిధి, స్థాయికి తగినట్టుగా మండల ప్రజాపరిషత్ (ఎంపీపీ)ల పునర్విభజన చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు గురువారం పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో ఎంపీటీసీ స్థానంలో 3వేల నుంచి 4 వేల మధ్య జనాభా ఉండేలా రూపకల్పన (కార్వింగ్) చేయాలని సూచించారు. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను 'కార్వింగ్' చేయాలని ఆదేశించారు. శుక్రవారం వరకు ఎంపీటీసీ స్థానాల ముసాయిదా ప్రచురించి.. శుక్ర, శనివారాల్లో అభ్యంతరాలకు గడువు ఇవ్వాలని.. శని, ఆదివారాల్లో వాటిని పరిష్కరించి 3వ తేదీన తుది ప్రచురణ చేయాలని సూచించారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా జెడ్పీటీసీలు, రెవెన్యూ మండలాలకు తగ్గట్టుగా ఎంపీటీసీ స్థానాల పునర్విభజన ఉండాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల్లో పంచాయతీల విలీనం వల్ల ఎంపీటీసీ స్థానాలు ప్రభావితమైన చోట, నిర్ణీత జనాభాకు మించి, లేదా తక్కువగా ఉన్నచోట పక్కనే ఉన్న స్థానాలతో సర్దుబాటు చేయడం, లేక కొత్త స్థానాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ఎన్నికల ఏర్పాట్లలో ఎస్ఈసీ..

స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వ నిర్ణయం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఎదురుచూస్తోంది. తేదీలపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి... రెండు, మూడు వారాల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా మొదలపెట్టినట్టు సమాచారం. ఎన్నికల నిర్వహణ కోసం బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్‌కు ఏర్పాట్లతోపాటు సర్పంచ్ పదవికి 30దాకా, వార్డు మెంబర్లకు 20 దాకా వివిధ ఫ్రీసింబల్స్ (ఎన్నికల చిహ్నాలను) సిద్ధం చేసినట్టు జిల్లాల్లో అధికారులు చెబుతున్నారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, వివిధ శాఖల నుంచి నోడల్ అధికారుల నియామకం, బ్యాలెట్ బాక్స్‌లను సైతం సిద్ధం చేసుకోవడంలో నిమగ్నమైనట్టు చెబుతున్నారు.

### సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పెంపు సాధ్యమేనా?

బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు చర్యలు చేపట్టింది. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు అన్నీ కలిపి 50శాతం మించరాదని గతంలోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో.. బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నేరుగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం కాకుండా... ఎక్కడికక్కడ పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌ల పరిధిలోని జనాభా ప్రామాణికంగా వేర్వేరుగా రిజుర్వేషన్లు అమలు చేసే యోచన కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అంటే ఎస్సీ, ఎస్టీల జనాభా అధికంగా ఉన్నచోట బీసీలకు తక్కువగా, బీసీల జనాభా ఎక్కువగా ఉన్నచోట 42 శాతం దాకా రిజర్వేషన్లు ఇచ్చేలా ప్రయత్నం చేయవచ్చని అంటున్నారు. కానీ ఇది ఆచరణ సాధ్యమేనా అన్న సందేహాలు వస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీపరంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం నుంచి 50 శాతం దాకా టికెట్లు ఇవ్వవచ్చునే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ మంత్రి నారా లోకేశ్



'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు.

### ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

### మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 'మన మిత్ర' ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికీ అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కె. దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఉత్తమ్ అసహనం.. సీరియస్ వార్నింగ్!



హైదరాబాద్: తెలంగాణలో ఇరిగేషన్ శాఖ అధికారులపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలోనే పనులు కాకపోతే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఎక్కడ సమస్య వస్తుందో తెలుసుకొని వెంటనే పనులను మొదలు పెట్టాలని ఉన్నతాధికారులకు ఉకుం జారీ చేశారు ఉత్తమ్. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులపై మండిపడ్డారు. ఆయన సొంత నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టకపోవడంతో ఇంజనీర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులకు ఫోన్ చేసిన ఉత్తమ్.. వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, ఎక్కడ సమస్య వస్తుందో తెలుసుకొని పనులను మొదలు పెట్టాలని ఉన్నతాధికారులకు ఉకుం జారీ చేశారు. అయితే, పనులు మొదలు కాకపోవడం గురించి ఒకరిపై ఒకరు తోసిపుచ్చుకున్నారు జిల్లా అధికారులు. దీంతో?, అధికారులపై మంత్రి ఫైరయ్యారు. సూర్యాపేట సీఈతో పాటు జిల్లా ఇరిగేషన్ అధికారులను వెంటనే హైదరాబాద్ ఆఫీస్‌కు రావాలని ఈఎన్‌సీకి ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమయంలో తన సొంత నియోజకవర్గంలోనే పనులు జరగకపోతే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు.. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వ పథకాల్లో వేగం పెంచడమే కాకుండా.. పంచాయతీ ఎన్నికలను అతి త్వరలో నిర్వహిస్తాం. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పథకాలపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదు. ప్రజలందరికీ అన్ని పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. రాజకీయంగా నాకు ఒక క్రెడిబిలిటీ ఉంది. వరుసగా ఏడుసార్లు గెలిచిన వ్యక్తిని నేను. కేబినెట్ విస్తరణ సీక్రెట్.. ఇప్పుడే చెప్పలేం. ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీకి మూల స్తంభమని అన్నారు. ఇదే సమయంలో కేటీఆర్ అరెస్ట్‌పై మంత్రి ఉత్తమ్ స్పందించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మహిపాల్ రెడ్డి సెక్రటేరియట్‌గా వరుసగా మంత్రులను కలవడం ఆసక్తికరంగా మారింది.



## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

**హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత**

**కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం**

**అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక**

జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందన్నారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## భుజంగరావు, రాధాకిషన్‌రావుకు బెయిల్

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు**

**పలు షరతులు విధించిన న్యాయస్థానం**

**మరో నిందితుడు శ్రవణ్‌కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు**

హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితులు మాజీ అడిషనల్ ఎస్పీ నాయిని భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో తాజాగా సుప్రీంకోర్టు మరో నిందితుడికి ఇచ్చిన బెయిల్‌ను, నిందితులు సుదీర్ఘ కాలం జైలులో ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఉత్తర్వులిస్తున్నట్లు పేర్కొంది. అయితే, కోర్టు నిందితులకు పలు షరతులు విధించింది. రూ.లక్ష చొప్పున సొంత పూచీకత్తు, 2 ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. 8 వారాలపాటు ప్రతీ సోమవారం ఉదయం 11 గంటలకు ఎస్‌హెచ్‌ఓ ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఆ తర్వాత కూడా అవసరమై విచారణాధికారి కోరితే హాజరుకావాలని తెలిపింది. నిందితులు తమ పాస్‌పోర్టులను వెంటనే ట్రయల్‌కోర్టుకు సమర్పించాలని చెప్పింది. పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, సాకుక్ష్యులను బెదిరించడం, కలవడం, దర్యాప్తును ప్రభావితం చేయడం లాంటివి చేయవద్దని, మీడియాతో కేసు గురించి మాట్లాడవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు

**స్టీల్ ప్లాంట్ ను నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని వ్యాఖ్య**

**మూడు నెలల్లోగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న కేంద్ర మంత్రి : కుమారస్వామి**



ఆధునికీకరణ, విస్తరణ తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక కష్టాలు మొదలయ్యాయని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి తెలిపారు. విస్తరణ కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు భారంగా మారాయని చెప్పారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమైన తర్వాత ఉత్పత్తి తగ్గిందని అన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ కు రూ. 35 వేల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ప్లాంట్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహించి నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీని సమర్థవంతంగా వినియోగించడంపై రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కార్మికుల సమస్యలను మూడు నెలల్లోగా పరిష్కరిస్తామని, సహకరించాలని కోరానని... దానికి యూనియన్లు అంగీకరించాయని తెలిపారు. 15 రోజుల్లోగా వర్కింగ్ ప్లాన్ ప్రకటిస్తామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పటిష్టం చేయడం తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని అన్నారు.

## మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించిన చంటి



జనసముద్రంన్యూస్, జనవరి 30, మాచర్ల.అహింసావాదం తో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయినా చేధించవచ్చునని నిరూపించి వలస వలసవాదుల చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడి నేర్పిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు కె. వెంకటరమణ(చంటి)ఘనంగా నివాళులర్పించారు.



## నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ను కలిసిన యర్రబాలెం టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, జనవరి 30, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎంపీ నీ కలిసిన వారిలో రాయంకుల కృష్ణ , నలబోతుల రవి, నలబోతుల రాము, నలబోతుల సతీష్ , నలబోతుల రవి తేజ ఉన్నారు.



## సింగిల్ హ్యాండ్ తో 2282 టీడీపీ సభ్యత్వాలు చేసిన కొమెర

జన సముద్రం న్యూస్, జనవరి30, మాచర్ల.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని క్లస్టర్ 3 ఇన్చార్జి మరియు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు అయిన కొమెర దుర్గారావు తన సింగిల్ హ్యాండ్ తో "2282" టిడిపి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించటం జరిగింది.



## శాంతి సందేశం ప్రబోధించిన మహనీయుడు గాంధీ

జనసముద్రంన్యూస్, జనవరి 30, మాచర్ల.అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు మహాత్మా గాంధీ అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహాత్మునికి ఘన నివాళులర్పించారు. సమస్త విశ్వానికి గాంధీ శాంతి సందేశం ప్రబోధించారని కొనియాడారు.




## చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి రాష్ట్ర ప్రభుత్వ సర్వ శ్రీ అవార్డు

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 30

పట్టుదల, కృషి, మరియు సమయపాలన విలువను జీవితంలో అవగాహన చేసుకుని, విద్యను అభ్యసించి పలు కళాశాలల్లో అధ్యాపకులుగా సేవలందించిన డాక్టర్ సయ్యద్ మీర్ హాసిమ్ 2021లో చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల శాఖ అధ్యాపకుడిగా రావడం జరిగింది. కోఆర్డినేటర్ గా కళాశాలకు నాక్ బిం గ్రేడ్ రావటానికి ఎంతగానో కృషి చేశారు ఈ విశిష్ట సేవలకు గుర్తింపుగా, ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలో, ఏలూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ సయ్యద్ మీర్ హసీన్ "సర్వశ్రీ" అవార్డు ప్రదానం చేయబడింది.ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి .శ్రీనివాసరావు కళాశాల తరపున హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపక బృందం ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కారంపూడి వైసీపీలో పదవుల పంద్యారం షురూ.. గురూ

### నూతన మండల కమిటీల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్న వైసీపీ అధిష్టానం



జనసముద్రంన్యూస్, జనవరి 30, కారంపూడి, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవుల పంద్యారం షురూ అయినట్లు తెలుస్తుంది. ఎన్నికల అనంతరం ఇన్నాళ్లు నిశబ్ధంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, పార్టీ అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించినట్లు పల్నాడు జిల్లా కారంపూడి వైసీపీలో జోరుగా ప్రచారం జరుగుతుంది. పార్టీ మండల నూతన కమిటీలను ఏర్పాటు చేసుకునేందుకు పార్టీ నియోజకవర్గ అధిష్టానం ఇప్పటికే పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా కారంపూడి మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్ష పదవికి సంబంధించి నూతన అధ్యక్షుని కోసం పార్టీ అధిష్టానం అన్వేషణలో ఉందని సమాచారం. పార్టీ మండల అధ్యక్ష పదవిలో ప్రస్తుతం పేటసన్నేగండ్లకు చెందిన కొంగర సుబ్రహ్మణ్యం మండల అధ్యక్ష పదవిలో ఉన్నారు. ఆయనను తప్పించి ఆ స్థానం భర్తీ చేసేందుకు అధిష్టానం కసరత్తు చేస్తుందని ప్రచారం జరుగుతుండటంతో మండల వైసీపీ అధ్యక్షునిగా చింతపల్లి గ్రామానికి చెందిన కమ్మ సామజికవర్గానికి చెందిన బొగ్గవరపు నాగరాజుకు ఇవ్వాలని కొంతమంది పార్టీ నాయకులు నియోజకవర్గ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మరికొంతమంది వైసీపీ నాయకులు రెడ్డి సామజికవర్గనికి చెందిన కొమ్మిరెడ్డి. ఎర్ర గురువారెడ్డికి ఇవ్వాలని కోరినట్లు తెలుస్తుంది. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్ష పదవి కాపు సామజికవర్గానికి చెందిన కిల్లా. రత్నకుమారికి దక్కే అవకాశం ఉందని వైసీపీ పార్టీ నాయకులే ప్రచారం చేస్తున్నారు. ముస్లిం సామజికవర్గానికి మండల మైనారిటీ అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పదవికి సంబంధించి మైనారిటీ నాయకులు షేక్. ఆరిఫ్ పేరు దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. మైనారిటీ కమిటీలో పదవి కోసం యాసిన్, మస్తాన్, కరీమ్ లు కూడా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డిని కలిసి తమకు కూడా అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. మండలం ఎస్సి సెల్ పదవి సరైన అభ్యర్థికి ఇవ్వాలని అభ్యర్థి కోసం అన్వేషిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కారంపూడికి చెందిన కొంతమంది సీనియర్ నాయకులకు జిల్లా కమిటీలలో అవకాశం దక్కే అవకాశం ఉందని తెలుస్తుంది. ఎస్టీ సామజికవర్గానికి చెందిన జాన్ పాల్ నాయక్ కు ఎస్టీ సెల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మంచి పదవే దక్కే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. యువజన విభాగం అధ్యక్షునిగా ప్రస్తుతం చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి పనిచేస్తుండగా యువజన విభాగం అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం మళ్ళీ అయననే కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బొమ్మిన అల్లయ్య, కోమెర పిచ్చయ్య, కొంగర సుబ్రహ్మణ్యం, వేముల. లింగయ్య, షేక్ షఫీ, చింతపల్లికి చెందిన వడ్డెర సామజికవర్గం నాయకులు చెంచారావులకు పార్టీ పల్నాడు జిల్లా కమిటీలో అవకాశం దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా కారంపూడి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను త్వరలోనే పార్టీ అధిష్టానం ఏర్పాటు చేస్తుండటంతో పలువురు ఆశవహులు ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలుసుకొని పార్టీ పదవులలో తమకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం కారంపూడికి చెందిన దళిత నాయకులు కొమ్ము చంద్రశేఖర్ కు సమూచిత స్థానం కల్పించి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షునిగా నియమించింది. ఇది ఇలా ఉండగా పార్టీ ఏర్పాటు చేయబోయే పదవుల పంద్యారంలో ఎవరెవరికి పదవులు దక్కుతాయో వేచి చూద్దాం.



## మహాత్మా గాంధీ వర్ధంతి వైద్య అధికారులు నివాళులు

రాజుపాలెం : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రి నందు వైద్య పలువురు అధికారులు డాక్టర్ కృష్ణ కుమార్, డాక్టర్ రవితేజ నాయక్, సిబ్బంది జీవన్ రావు పాల్గొని ఆయన ఫోటో ఎదుట పూల మాలలతో నివాళులర్పించి కొంత సమయం మౌనం పాటించి ఆయన చేసిన సేవ కార్యక్రమాలు మరొకసారి గుర్తు చేసి ప్రతిజ్ఞ చేశారు

## మహాత్మా గాంధీ వర్ధంతి కీ ఘనంగా నివాళులు అర్పించిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే.

జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 30.అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానాయకుడు.సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి .



## మహిళలకు టైలరింగ్ నేర్పించబడును మహిళా మేనేజర్ హేమలత

ముక్కా వారి పల్లి జనసముద్రం న్యూస్ జనవరి :30 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టీటీడీ కళ్యాణమండపం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, కెనరా బ్యాంక్ సమీపంలో కెనరా బ్యాంక్ పక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు మహిళలకు టైలరింగ్ నేర్పించబడును ఆసక్తి ఉన్న మహిళలు 01-02-2025న స్వయంగా సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం మహిళా మేనేజర్ హేమలత తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 8688529454, 7386101853, 9703105755, 9030068619, 944 088 3354.





## బాధితులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి30చింతలపూడి నియోజకవర్గంలోని రాఘవాపురం పంచాయతీ డి. ఎన్ రావ్ పేటకు చెందిన పుప్పాల వెంకట దుర్గారావు రూ. 1,01,080.00, (అక్షరాల ఒక లక్ష ఒక వేయి ఎనబై రూపాయలు ) లింగపాలెం మండలంలోని కే గోకవరం గ్రామానికి చెందిన కన్నేటి వెంకటలక్ష్మి లకు రూ. 69, 348.00 (అక్షరాల అరవై తొమ్మిది వేల మూడు వందల నలబై ఎనిమిది రూపాయలు ) అనారోగ్యం బారిన పడి కోలుకునేందుకు వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేసిన చెక్కులను చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.





## బాపూజీ.. మీరే మాకు ఆదర్శం

- ఆశయ సాధనలో స్ఫూర్తి
- శాంతి సౌభ్రాతృత్వ దీప్తి
- సర్వోదయ మండల్ విశాఖ శాఖ అధ్యక్ష కారదర్శులు

జనసముద్రం న్యూస్, జి వి యం సి గాంధీ పార్క్,విశాఖపట్నం,జనవరి30,

మాటలోను, చేతలోనూ సంకల్పం సాధించే స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మీరే మాకు ఆదర్శం స్ఫూర్తి అని సర్వోదయ మండల్ విశాఖ శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా.త్రినాథ్, హేమ వెంకటేశ్వరి లు పేర్కొన్నారు. పూజ్య బాపూజీ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం జీవీఎంసీ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి సర్వోదయ మండల్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాపూజీ అమర్ రహే.., వినోబా భావే అమర్ రహే నినాదాలు చేశారు. తెలుగు దండు , పరవస్తు పద్య పీఠం వ్యవస్థాపకులు పరవస్తు ఫణి శయన సూరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతి కానుకత్వం ఆయుధంతో పరమత సహనంతో అందరూ ఒక్కటే సూత్రంతో బాపూజీ సాధించిన స్వరాజ్యం మనకు దక్కిన వారం అన్నారు. ఆయన స్ఫూర్తిని దీప్తిని నిలుపుకుని మంచి సమాజాన్ని నిలుపుకుందామన్నారు. తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకుందామన్నారు. సర్వోదయ మండల్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా.త్రినాథ్, హేమ వెంకటేశ్వరి లు మాట్లాడుతూ గాంధీ జి ఆశయాల సాధనలో ముందు ఉండాలన్నారు. వినోభాభావే స్ఫూర్తితో సాగుదామన్నారు. కార్యక్రమంలో మండలి ఉపాధ్యక్షులు అక్షర సారథి సీనియర్ జర్నలిస్టు బి. ఎస్ చంద్ర శేఖర్, ఇతర సభ్యులు పీవీఆర్ మూర్తి,ఎం.టి. రాజు, డి.తిరుపతి రావు, దప్పు భాను, ప్రసాద్, ధనలక్ష్మి తదితరులు భాగం అయ్యారు. తియ్యగా ఉండే అబద్ధం కంటే చేదుగా ఉండే సత్యం పాటిద్దామనే మహాత్ముని బాటలో నడుద్దామని వీరు పేర్కొన్నారు.







## వరల్డ్ నెగ్లెకటెడ్ ట్రోపికల్ డీజీసేస్ పై అవగహన కల్పించాలి

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 30చింతలపూడి సబ్ యూనిట్ మలేరియా అధికారి ఎన్. ఎ. ప్రసాద్ బోధ వ్యాధి గ్రస్థులకు మోరబిడిటీ మానేజ్మెంట్ అవగహన కలిపించి ఏరియా హాస్పిటల్ నుండి బస్సు స్టాండ్ వరకు అవగానా ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు లేకుండా చూసుకోవాలని, జ్వరం అనిపించిన వెంటనే రక్త పరీక్షలు చేయించాకోవాలని, దోమ తెరలు ఉపయోగించుకోవాలని , రాత్రులు కరిచే క్యూటక్స్ దోమలు కుట్టడం వలన ఈ బోధ వ్యాధి వస్తుందని చూచనలు తెలిపి ఉన్నారు. దోమ పుట్టరాదు - దోమ కుట్టకూడదు ప్రతిజ్ఞ అందరు మానవహారం లో స్లొగన్స్ చేసారు. ఈ ర్యాలీ లో, చింతలపూడి యు పి హెచ్ సి సూపర్వైసర్ ప్రమీలకుమరి, హెచ్ఎ లు కె. శ్రీనివసరావు, జగన్ మోహనరావు, ప్రసాద్ రావు రాఘవాపురం పి.హెచ్. సి, చింతలపూడి ఎంఎల్ హె పి, వి. హెచ్.ఎస్, ఆశ లు ఉన్నారు.

# ఫిబ్రవరి 5 నుండి 9వ తేదీ వరకు జరుగనున్న

# బాలాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారి తిరునాళ్ళ మహోత్సవాలు






జనసముద్రం న్యూస్, జనవరి 30, పెద్ద అడిశర్లపల్లి.

నల్గొండ జిల్లా పెదఅడిశర్లపల్లి మండలం బాలాజీ నగర్ గ్రామంలో 5.2.2025 తేదీ నుండి 9.2.2025 తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మరియు జాతర కార్యక్రమాలు జరుగును. 1). 5.2.2025 బుధవారం ఉదయం 6-45ని.లకు డేరా కార్యక్రమం, సాయంత్రం 4గం.లకు కొబ్బరికాయల వేలంపాట జరుగును. 2). 6.2.2025 తేదీ గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమం జరుగును. 3). 7.2.2025 తేదీ శుక్రవారం గణపతి పూజ, పుణ్యహావాచనము, రుద్రాభిషేకం, హనుమదాభిషేకం , ఆకు పూజ కార్యక్రమాలు జరుగును. 4). 8.2.2025 తేదీ శనివారం ఉదయం 5.15ని.లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సాయంత్రం 5గం.ల నుండి స్వామివారి ఊరేగింపు, సాయంత్రం 6 గంటలకు పెద్ద పూజ, అగ్నిగుండం, కరెంటు ప్రభ కలవు. దేవస్థానం కమిటీ వారిచే చిన్నపిల్లల డాన్స్, ఆర్కెస్ట్రా, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. మధ్యాహ్నం 1గం. నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమం జరుగును. అన్నదాన కార్యక్రమం అన్నదాతల మరియు దేవస్థాన కమిటీ వారిచే నిర్వహించబడును. స్వామి వారి కళ్యాణం లో పాల్గొని భక్తులు ముందుగా 501రూ.లు చెల్లించి రసీదు పొందగలరు. కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు యాదగిరి లడ్డు ఇవ్వబడును. 5). 9.2.2025 తేదీ ఆదివారం ఉదయం 11గం.లకు జాతర ముగింపు మరియు అమ్మవారి పూజా కార్యక్రమం జరుగును. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి. ఆహ్వానించు వారు.... వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ, యం.బిచ్యా నాయక్, గ్రామ ప్రజలు, బాలాజీ నగర్ గ్రామం, పెదఅడిశర్లపల్లి మండలం, నల్గొండ జిల్లా.

# గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం












రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి: 30 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలంలోని జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లి క్రాస్ రోడ్డు నుండి 2.5కి..మీ దూరం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు వృద్ధపురుషులకు వృద్ధ మహిళలకు మరియు పాదచారులకు 30-01-2025 మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహోన్నత అన్నదాన కార్యక్రమం జరిపించారు ఉదయం పుల్కా అన్నం, బజ్జి, చెట్నీ, మధ్యాహ్నం ఖరీదైన కలర్ భోజనం, పాయసం, ఉల్లగడ్డ కుర్మా, తెల్ల అన్నం, రసం, పెరుగు మరియు పెరుగు చెట్నీ, రవ్వ లడ్డు,అరటిపండు అందరికీ అందించారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా ప్రతినెల నెలలో మూడు రోజులు శాశ్వత నిత్య అన్నదానంలో భాగంగా మూడు రోజులు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం మూడు పూటలా మూడు రోజులు అన్నదానం కొనసాగిస్తున్నారు ప్రతి నెల మూడు రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను జనరల్ స్టోర్ ద్వారా అందిస్తున్నారు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దినదినాభివృద్ధి చెందాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఎల్లప్పుడూ పేదల ఆకలి తీరుస్తూ మన్ననలు పొందాలని ప్రత్యేకంగా ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు ద్వారా తెలిపారు సందర్భాన్ని బట్టి ప్రతి ఒక్కరూ సేవాభావంతో పుట్టినరోజులు మరియు పెళ్లిరోజులు మరియు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం రోజులు ముందుగా సంప్రదించవలెనని ప్రత్యేకంగా తెలిపారు 9703105755, 9030068619, 8688529454, 7893603901, 8501005384 ,8096480915 ,9440883354, 7386 101 853.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి. సి.పి.ఐ. ఎం వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

దొనకొండ జనవరి 30 జనసముద్రం: మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరు పట్టణంలో ఫిబ్రవరి 3, 4, 5 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో వి.వి.ప్రపురం లో సిపిఎం దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ప్రజా సమస్యలు మీద అనేక పోరాటాలు, త్యాగాలు,నిస్వార్ధ సేవ చేయటం, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత, నిజాయితీతో సిపిఎం ముందుండి పోరాటం చేస్తున్న అని అన్నారు. విశాఖ స్టీల్ కు సొంత గనులు ఇవ్వాలని, ట్రూ ఆఫ్ పేరుతో పెంచిన కరెంట్ చార్జీలను రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిలుపుదల చేయాలి. జిల్లాలు సమగ్రంగా అభివృద్ధి చేయాలని సిపిఎం మహాసభ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, మధ్యతరగతి రంగాల సమస్యలపై నిరంతరము సిపిఎం ఆందోళన నిర్వహిస్తుందన్నారు. ప్రజలపై భారాలు మోపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతున్నట్లు తెలిపారు గత మూడేళ్ల పోరాటాలు, కార్యచరణను సమీక్షించుకొని నూతన కార్యచరణ ఈ మహాసభలో సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా ఫిబ్రవరి 3న బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సిపిఎం అఖిలభారత నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, కామ్రేడ్ బేబి కామ్రేడ్ బి వి రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కర్ణ హనుమయ్య , దొనకొండ మండల సిఐటియు అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, వివిపురం కార్యదర్శి కోలా కిరణ్ కుమార, బండారు బ్రహ్మయ్య, సామ్సోన్, రాయనా చెన్నయ్య, సిఐటియు నాయకులు అంజిబాబు, రాయన వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రచందనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఐదేళ్ల జైలు శిక్ష

**రూ. 6లక్షలు చొప్పున జరిమానా**

**కేసు నిరూపణలో పగడ్బందీగా సాక్ష్యాధారాలను చూపించిన టాస్క్ ఫోర్స్**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 29 జనసముద్రం న్యూస్

బాలాజీ డిస్టిక్:-ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, ఒకొక్కరికి రూ. 6లక్షల జరిమానా విధించింది. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ గారి అధ్వర్యంలో కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులకు పగబ్బందీగా సాక్ష్యాధారాలు నిరూపించి ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారు. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ పీఎస్ క్రైం నెంబరు 09/2017 మేరకు నాగపట్ల బీటు పరిధిలోని ఎస్వీఎన్పీ చామల సెక్షన్ రేంజిలో పట్టుబడ్డ తమిళనాడుకు చెందిన కే. మణి, పీ. దొరస్వామి అనే ముద్దాయిలకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు తిరుపతి న్యాయమూర్తి శ్రీ నరసింహ మూర్తి గారు ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాల మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలుకు అప్పగించడం జరిగింది. ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి రవాణా చేసే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అని ఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. దీంతో ఎర్రచందనం కోసం శేషాచలం అడవుల్లోకి చొరబడరాదని హెచ్చరించారు.






## మంత్రి మండిపల్లి ప్రారంభించిన

## లక్కిరెడ్డిపల్లి వాలీబాల్ టోర్నమెంట్లో గ విజేతలు గా గాలివీడు టీం

లక్కీరెడ్డిపల్లి మండలంలో 3రోజులకు ముందు అట్టహాసంగా లక్కిరెడ్డిపల్లి టిడిపి నాయకుడు షేక్ ఆరీష్ అధ్యక్షతన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది అప్పటినుంచి మూడు రోజుల పాటు జరిగిన 11 టీముల మధ్య జరిగిన బాస్ వాలీబాల్ టోర్నమెంట్ భాగంగా హోరాహోరీగా ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో గాలివీడు మండలం ప్రథమ స్థానం, (విన్నర్స్) లక్కీరెడ్డిపల్లి మండలం రెండోవ స్థానంలో(రన్నర్స్)నిలువంగా దీన్నేపాడు తృతీయ స్థానం లో నిలిచింది.లక్కిరెడ్డిపల్లి పోరాడి రన్నర్స్ గా నిలిచింది. గెలిచిన వారందరికీ డి.రవీంద్ర బాబు ఎస్సై చేతులు మీదుగా చెక్కు రూపంలో బహుమతులు అందించారు. ఆర్గనైజింగ్ ఆరిఫ్ మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుంచి పాల్గొన్న క్రీడాకారులకు అలాగే ఎటువంటి సమస్యలు లేకుండా కార్యక్రమం నిర్వహించుకోవడానికి ఇద్దరు పోలీసులను ఉంచి నందుకు ఎస్ఐ కి ధన్యవాదాలు తెలియజేశాడు కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎస్సై రవీంద్ర బాబు ఆర్గనైజింగ్ అభ్యర్థులు షేక్.ఆరిఫ్,షేక్. నసురుద్దీన్,జేకే.టైలర్ తదితర క్రీడాకా రులు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అనంతపురం గంగమ్మ

## తల్లి జాతరకు అంకురార్పణ పారాట ఉత్సవము

**- గంగమ్మ తల్లి జాతర కోసం అమ్మవారికి కంకణ ధారణం చేయు కార్యక్రమమే పారాట ఉత్సవము**



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 31 అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి కి జరిగె జాతర ముందు ప్రతి ఏటా పుష్యమాసంలో వచ్చే చొల్లంగి అమావాస్య తరవాత వచ్చే పాడ్యమి తిథి రోజున అనగా ప్రతి ఏడాది మాఘమాసం బహుళ అమావాస్య కంటే ఒక నెల ముందుగా జాతర జరుగుటకు ఒక నెల ముందు యాదవ పూజారులు నివాసం ఉంటున్న గొల్లపల్లిలో ఉండే దేవర ఇంటి నుంచి అప్పటివరకు కట్టడి చేసిన అమ్మవారి ప్రతిరూపాలైన విగ్రహాల కు పూజా కైంకర్యాలు జరిపి అమ్మవారి యొక్క వేయి కనుల చీర ,జాకెట్ , కళ్ళు, కోరలు ,అమ్మవారి చిత్ర కన్ను, అనగా మూడవ కన్ను అమ్మవారి చీర లో జాగ్రత్తగా భద్రపరిచి దివిటిలతో మేళ తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు ఆరోజు అమ్మవారి ప్రతిరూపమైనటువంటి విగ్రహాలు గర్భగుడికి వెళ్ళవు అమ్మవారి అలంకరణ వస్తువులు మాత్రమే గుడికి తీసుకుపోతారు మరుసటి రోజు అనగా న అమ్మవారికి నైవేద్యముగా బక్క గొర్రెలను బలిగా ఇచ్చి వాటిని వండి ప్రసాదముగా భక్తులకు వితరణ చేస్తారు ఇలా చేసినటువంటి నైవేద్యమును అమ్మవారి ప్రసాదంగా భక్తులు తీసుకోవడం వల్ల భక్తులకు మంచి జరుగుతుందని నానుడి ఆ రోజు నుండి జాతరకు పూజారి కుటుంబాలలో ఎటువంటి శుభకార్యాలు చేసుకోకపోవడం ఆచారం( కారణం పూజారుల దృష్టి శు భకార్యాలపై మరిలితే అమ్మవారి పూజా విధానంలో లోపాలు జరుగుతాయని కారణంగా కావచ్చు) ఆ రోజు నుంచి అమ్మవారు లోకసంచారం చేస్తూ భక్తుల స్వప్నములలో కనిపిస్తూ వారు మరిచిపోయిన మొక్కుబడులను జాతర రోజు లోపల చెల్లించే విధంగా గుర్తు చేస్తూ ఉంటుందని నానుడి. ఈ రోజున జరిగే పారాట ఉత్సవంలో అమ్మవారి భక్తులందరూ పాల్గొని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన. ప్రసాదాన్ని స్వీకరించి అమ్మ వారి దివ్య ఆశీస్సులు గంగమ్మ భక్తులు పొందగలరు

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు.



జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 30. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు, స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఘనంగా నిర్వహించినట్లు, స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ముందుగా యోగ, మరియు మెడిటేషనే మాతాజీ తంగిరాల ఇందిరా దేవితో కలిసి మెట్టు గోవిందరెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటం మన జాతి ఎప్పటికీ మరువలేనిదని, సత్యం, అహించలే ఆయుధాలుగా చేసుకుని రెండు వందల సంవత్సరాలుగా మనలను పరిపాలిస్తున్న బ్రిటిష్ వారిని పారదోలి, వారి కబంధ హస్తాల నుండి మన జాతిని విడిపించిన మాతృమూర్తి అని కొనియాడారు .అంతేకాకుండా నా దేశంలో ఒక స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా ఎప్పుడైతే తిరగగలుగుతుందో అప్పుడే నా దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని ఆయన తెలియ చేసిన మాటలు ఎప్పటికీ మరువలేనివని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాబట్టి మనమందరం ఆ మహానుభావుడును స్ఫూర్తిగా తీసుకొని, మన జీవన విధానాన్ని మార్చుకొని, ఆ మహనీయుని అడుగుజాడలలో నడవాలని ఈ సందర్భంగా గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ముత్యాలపాపి రెడ్డి, కృష్ణవేణి, శ్రీహరి, సుందరమ్మ, లలిత, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విశాల ఫెర్రర్ వికలాంగుల భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం

## -పాల్గొన్న ఎమ్మెల్యే జయరాం, ప్రభుత్వ అధికారులు

జనసముద్రం న్యూస్ జనవరి 30 ( పామిడి )

పామిడి పట్టణం కొండాపురం సమీపాన విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్య భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పామిడి మండలం లో వికలాగులు సమావేశ కార్యక్రమాలు నిర్వహించుకోవడం కోసం ఒక భవనం కావాలని కోరగా ఎంపీ నిధులతో నూతన భవనం ను నిర్మిచడం జరిగిందని దీనిని ప్రారంభించడం ఎంతో సంతోషంగా అన్నారు అదే విదంగా ఎమ్మెల్యే జయరాం ని వికలాంగులు ఈ నూతన భవనానికి బోర్, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందించగా స్పందించిన గుమ్మనూరు జయరాం కచ్చితంగా ప్రభుత్వం తరపున సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, మండల కన్వీనర్ ముసలి రెడ్డి, బొమ్మ మోహన్, బొల్లు శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ చౌదరి కూటమి నాయకులు, కార్యకర్తలు, వికలాంగులు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలు అన్యాయాలు త్వరలో బయటికి తీస్తాం

**పేదల సొమ్ము దోచుకున్న గజదొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**సూపర్ సిక్స్ పథకాలు తప్పక అమలు చేస్తాం**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జనవరి 30:–లిజన సముద్రం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అన్యాయాలు అక్రమాలు త్వరలో బయటకు తీసి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గత ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 7 నెలల కాలంలోనే ప్రజలు సుఖసంతోషాలతో కాలం గడుపుతున్నారన్నారు. ప్రజలు మాపై చూపిన నమ్మకాన్ని తప్పక నెరవేరుస్తామని గతంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ఐదు సంవత్సరాలలో పుంగనూరు నియోజకవర్గ ప్రజలనే మోసం చేసి వారి భూములను దోచుకోవడం జరిగిందన్నారు. మీ నియోజకవర్గ ప్రజలు నాలుగైదు సార్లు ఎమ్మెల్యేగా మీ కుమారుడిని ఎంపీగా గెలిపించారని అయినా వారి మీద ఎలాంటి దయాదాక్షయాలు లేకుండా వారికి ఎంతో అన్యాయం చేశారన్నారు.మీ నియోజకవర్గంలో గతంలో పాడి రైతులు లీటరు పాలు 25 రూపాయలకు అమ్ముకుని బ్రతికేవారని అలాంటి వారిని బెదిరించి కేవలం 18 రూపాయలకే వారి దగ్గర పాలు కొనుగోలు చేసి వారి కడుపు కొట్టింది నీవు కాదా! రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరు మదనపల్లె ప్రాంతాల్లో ఉన్న మామిడి రైతుల పంటలను దోచుకుని కిలో 13 రూపాయలకు అమ్మే మామిడికాయలను కేవలం 8 రూపాయలకే కొనుగోలు చేసి మామిడి రైతుల కడుపు కొట్టలేదా! పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గతంలో ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు సంబంధించిన ఆస్తులను భూములను దోచుకున్న గజదొంగవి కాదా! గతంలో ఇసుకను ఇతర రాష్ట్రాలకు పంపించి కోట్ల రూపాయలు దోచుకునింది నీవు కాదా! వేలకోట్ల ఎకరాలు దోచుకుని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను దగ్నం చేయించింది నీవు కాదా! మేము ఏమైనా అక్రమాలు అన్యాయాలు చేసి ఉంటే రుజువు చూపించు నువ్వు చేసిన అక్రమాలు అన్యాయాలు బయట వేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాము నువ్వు సిద్ధంగామేనా! ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే మేము ఎవరిపైనా కక్ష సాధింపులు చేయలేదని ఇక మీదట కూడా ఎవరి మీద మేము కక్ష సాధింపులు చేయమన్నారు. మీ భార్య కుమారుని పైన ఉన్న అక్రమాస్తులను త్వరలోనే బయటికి తీసి చర్యలు తీసుకునే సమయం తొందరలోనే వస్తుందన్నారు. ముదివేడు ప్రాజెక్టు పరిధిలోని రైతుల భూములను లాక్కుని వారికి అన్యాయం చేశావు! గాలేరు నగరి కాలువ పనులకు సంబంధించి వేలకోట రూపాయలు దోచుకోలేదా!మీ ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని వేలాది మంది అధ్యాపకులను రిక్రూట్మెంట్ చేసుకొని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోలేదా!నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పరిపాలించాడని ఆయన ఒక విజన్ గల నాయకుడని ఆయనను ప్రశ్నించే అర్హత హక్కు నీకు ఏమాత్రం లేదని హెచ్చరించారు. మీరు ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి మేము ఏడు నెలలో చేసిన అభివృద్ధికి పోల్చి చూస్తే ఎన్నో రెట్లు ఎక్కువ అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాష్ట్రంలోని మూడు మెగా ప్రాజెక్టులకు ఫండింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో పోలవరం, అమరావతి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు 45 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రధాని నరేంద్ర మోడీ గారు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇది మా ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి కాదా! ఉపాధి హామీ పథకంలో ఎన్నో అక్రమాలు అన్యాయాలు చేసి పేదల సొమ్మును దోచుకున్నది వైసిపి నాయకులు కాదా! రాబోయే రోజులలో గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ఇప్పటికే గతంలో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది కి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు త్వరలో డీఎస్సీ పరీక్ష నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.రాబోయే రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తిరిగి మళ్లీ అధికారంలోకి మేమే రావడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పెద్దిరెడ్డి కి సూచించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



సంబేపల్లి, జనవరి 30:–జనసముద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి సంబేపల్లి మండలంలో సీఎం పర్యటన ఏర్పాట్లను, పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....ఫిబ్రవరి 1వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి సంబేపల్లికి వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి, ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్, బారికేడ్లు, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, భద్రతా సౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్ రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని మంత్రి, ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. అదే విధంగా ముఖ్యమంత్రి కాన్వాయ్, సేఫ్ రూమ్, చికిత్సాపరమైన మందులు ఏర్పాటు చేయడంతోపాటు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. పెన్షన్ల పంపిణీలో ప్రజలకు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా పెన్షన్లు అందుకునే లబ్ధిదారులను వారి వివరాలను అధికారులు మంత్రివర్యులకు, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ శ్రేణుల్లోనూతనోత్సాహం.. కార్యకర్తలో కదన కుతూహలం.

**కోలాహలంగా వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గం, అనుబంధ**

**సంఘాల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం.**



రాయచోటి జనవరి,30 జనసముద్రంవైఎస్ఆర్సిపిశ్రేణులనూతనోత్సాహం, కార్యకర్తల కదన కుతూహలం నడుమ ఆ పార్టీ అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కోలాహలంగా జరిగింది. గురువారం రాయచోటి పట్టణంలోని పి డి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,వైఎస్ఆర్ సిపిరీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, అధికార ప్రతినిధి రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, కోడూరు మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు, మదనపల్లి ఇంచార్జ్ నిసార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. నూతన జిల్లా కార్యవర్గం 42 మంది,అనుబంధ విభాగాల అధ్యక్షుల్లు 22 మంది ప్రమాణ స్వీకారం చేశారు. వారి చేత వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రమాణం చేయించారు.జగన్ ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం...ప్రతిన బూనిన వైఎస్ఆర్ సిపి నూతన కార్యవర్గం, అనుబంధ విభాగాల అధ్యక్షుల్లు...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, పార్టీ ప్రతిష్టను పెంచుతామని,పార్టీని అధికారంలోకి తేవడానికి నిజాయితీ,చిత్తశుద్ధితో పనిచేస్తామని నూతన కార్యవర్గం ప్రతినబూనారు.మాజీ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఘన స్వాగతం...పార్టీ సమావేశానికి విచ్చేసిన మాజీ మంత్రి,వైఎస్ఆర్ సిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**420 హామీలు 6గ్యారంటీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం**

**సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.30) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ ఆదేశానుసారం ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు మరియు ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఎన్నికల ముందు కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఆచరణ సాధ్యం కానీ హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేర వేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని నిద్ర పోనిచ్చేది లేదని,వారిని వెంటాడుతామని అందరు మాట్లాడడం జరిగింది.అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందాలి ఆరు గ్యారంటీలు,420 హామీలను నెరవేర్చాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి,రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మరెడ్డి,మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి,కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్,బండారి ఆంజనేయులు గౌడ్,బేతాళ నర్సింగ్ రావు,ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షౌకత్మీయ,బొక్క సురేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందాడి శ్రీనివాస్ రెడ్డి,బొంత సుధాకర్,అబ్దుల్,అజీజ్,అను బాయ్,కృప నిధి,ఎం ఏ ఖలీల్, పల్లె విజయ్ గౌడ్,పడిగం వెంకటేశ్వరరావు,ఎర్రోళ్ల సత్తి,కందకట్ల రాధాకృష్ణ రెడ్డి,దేవరకొండ రాజా చారి,కూతాడి సతీష్,బిజిలి సదానంద్,బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, కనుగంటి నగేష్,ఎండి నజీర్,పోతాని రాజు.మహిళా నాయకురాలు షాజహాన్ బేగం, లక్ష్మయ్య, రెడ్డబోయిన శ్రీశైలం ముదిరాజ్,రాజేష్ గౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతీ.



జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 30.

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, లక్ష్మీ చెన్నకేశవ ఆధ్వర్యంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు హాజరై, ప్రసంగిస్తూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మహాత్మా గాంధీ. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు అనీ మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు మహాత్మా గాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ క్యాబినెట్ డిస్టిక్ ఆఫీసర్ మేడ నాగేశ్వ రావు,జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, రీజనల్ సెక్రెటరీ చుండూరు సత్యనారాయణ, తిరీవీధి వెంకట నాగేశ్వరావు,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రిటైర్డ్ ప్రొఫెసర్, భవనారి సత్యనారాయణ జయలక్ష్మి, రవితేజ, బత్తుల వీరబ్రహ్మాం, బచ్చు రాజ్ కుమార్, పందిరి నరసింహారావు, బచ్చు రామారావుతదితరులు పాల్గొన్నారు.



## జాతికి మార్గదర్శి మహాత్మ గాంధీజీ : డీఎస్పీ జగదీష్

జనసముద్రం న్యూస్ రెంటచింతల జనవరి 30.

అహింసా వాదంతో ఏమైనా సాధించవచ్చని దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతికి మార్గదర్శి అని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. గురువారం స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో నిర్వహించిన గాంధీజీ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు, ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. మహాత్మా గాంధీ జాతికి చేసిన సేవలను, సత్యం, అహింస పట్ల ఆయనకున్న తిరుగులేని నిబద్ధతను నేడు స్మరించుకోవటం విద్యుక్తధర్మమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ మోహన్, కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాస రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూజల వెంకట్రామయ్య బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెస్ ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మాచర్ల హరీష్ మాదిగ.



జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 30.మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పట్టణ కేంద్రంలోని మాదిగల కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో, మాచర్ల మండలం ఇన్చార్జి మాచర్ల రూబెన్ మాదిగ మాచర్ల పట్టణ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షునిగా మాచర్ల హరీష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి గ్రామాల్లో నుండి మాదిగ విద్యార్థులను సమీకరించే దిశగా నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఫిబ్రవరి 7 తారీఖున జరగబోయే ఈ కార్యక్రమానికి వేలాదిగా మాదిగ విద్యార్థులు తరలి హైదరాబాద్ చేరుకోవాలని ఆయన సూచించారు. జాతి కోసం పనిచేయవలసిన ఆవశ్యకత విద్యార్థులు యువకులు మహిళలపై ఉందని 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం విజయవంతానికి వారి కృషి వారి పట్టుదల ఎనలేనిదని ఆయన కొనియాడారు ఐక్యత ముసుగులో వర్గీకరణ ఫలాలను దోచుకుని తిన్న వారికి వర్గీకరణ జరగటం ఇష్టం లేదంటూ కుంటి సాకులు తెలియజేయడంలో అందవేసిన చేయని ఆయన తెలియజేశారు భవిష్యత్తు తరాలను గుర్తుతెరిగి మన జాతి మనగడ కోసం ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని ఆయన కోరుకున్నారు మాచర్ల నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో మాదిగ సామాజిక వర్గం ఉందని మాదిగలకి సరైన ప్రాతినిధ్యమే లేదని ఆయన గుర్తు చేశారు గ్రామాల్లో ఇప్పటికీ స్మశానవాటికలు తాగునీటి సమస్య లాంటివి ఉండటాన్ని మాదిగల వెనకబాటుతనంగా ఆయన వర్ణించారు సామాజిక ఉద్యమాల్లో ముందుండే మాదిగలకు సామాజిక న్యాయం జరగకపోవడం సిగ్గుచేటు అంటూ ఆయన తెలియజేశారు ఈరోజు తెలంగాణ ప్రాంతంలో అన్ని కులాలు సామాజిక బాధ్యతగా మందకృష్ణ మాదిగ ఉద్యమానికి మద్దతుగా నిలబడటం కొనియాడ దిగిన విషయమని సమాజం మాదిగల ఆకలి కేకలను వారి ఆవేదనను అర్థం చేసుకోవటమేనని ఆయన గుర్తు చేశారు ఇకనైనా వర్గీకరణ వ్యతిరేకులు వారి అసత్య ప్రచారాలను ఆపకుంటే సోదర కులాలే వారికి బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందని సమాజం వారిని తృణీకరిస్తుందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు మాచర్ల డానియల్ మాదిగ మాట్లాడుతూ యువతరం గళం ఎత్తాలని అవగాహనతో ముందుకు నడుస్తూ జాతిని ముందుకు తీసుకెళ్లాలని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణ అధ్యక్షులు బుల్లెద్దుల మరియా బాబు అధ్యక్షత వహించగా మాదిగ పెద్దలు మాదిగ మహిళలు మాదిగ యువకులు, మరియు బుల్లెద్దుల శివ, మాచర్ల పవన్, మాచర్ల నిఖిల్, మాచర్ల అఖీలు, బొల్లెద్దుల సందీప్, కమ్మంపాటి రాజకుమార్, రాజేష్, మాచర్ల పవన్ కుమార్, మాచర్ల జ్యోతి, తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన పురపాలక సంఘ సిబ్బంది

జనసముద్రంన్యూస్, జనవరి 30, మాచర్ల.మాచర్ల పురపాలక సంఘ పరిధిలో జాతి పితా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మునిసిపల్ కమీషనర్ డి. వేణు బాబు , మునిసిపల్ మేనేజర్ బి. వెంగయ్య ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్టన్ సర్చ్ నిర్వహించిన బీబీనగర్ పోలీసులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.30) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రం లోని పోచంపల్లి చౌరస్తా వద్ద కార్టన్ సర్చ్ నిర్వహించిన బీబీనగర్ ఎస్ హెచ్ ఓ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోచంపల్లి రోడ్డు వద్ద జనరల్ మేకింగ్ చెకింగ్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది పిఎస్ఐ రాఘవేందర్,వినయ్,సూర్య తేజ,ఎస్ఐ శ్రీనివాస్ రాజు,మరియు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.



## వికటించినఉపాధి హామీ పనులు.. ఇద్దరు మృతి

**-ఐదు గురికి తీవ్ర గాయాలు**

**-మృతుల కుటుంబాలకు రెండు లక్షల ఎక్స్గ్రేషియా**

**-ఘటనపై విచారణకు ఆదేశం**

**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**-ఏసీపిసతీష్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు**

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 30:(కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు వికటించి ఇద్దరు మహిళ కూలీలు మృత్యువాత పడగా, మరో ఐదుగురు తీవ్ర గాయాల పాలైన సంఘటన గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రోజువారి కూలీలుగా పనిచేస్తున్న ఇదే గ్రామానికి చెందిన గందారం సారవ్వ ఈమె కూతురు అనోజు మమత ఉపాధి హామీ కూలీలతో కలిసి గుంత తీసే క్రమంలో పైనుంచి మట్టిపల్లలు రాళ్ల బండలు పడటంతో వీరిద్దరూ మట్టిలో కోరుకొని పోయారు. ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురు గాయాలపాలు అయ్యారు. సంఘటన దరిమెల హుటాహుటిన ఏసిపి వాసాల సతీష్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు సహాయంతో మట్టిని తొలగించే శవాలను వెలికితీంచారు. గాయపడ్డ వారిని ఆసుపత్రిలో చికిత్సకు తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సంఘటన దరిమెల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుల బంధువుల రోదనలతో ఈ ప్రాంతం వెన్నంటింది. సంఘటనకు సంబంధించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ వివరాలు తెలుసుకొని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని విచారణకు ఆదేశిస్తామని తెలిపారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఉపాధి హామీ పథకం కింద ఎక్స్గ్రేషియా చెల్లించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

### ఉపాధి హామీ కూలీల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మంత్రులు





జన సముద్రం న్యూస్ కోహెడ జనవరి 30: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం లోని గోవర్ధనగిరిలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు తమ పనుల్లో నిమగ్నమై వుండగా ప్రమాదవశాత్తు మరణించడంతో పాటు పలువురు గాయపడం పై మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులతో సమాచారం తెలుసుకొని వారికి సహాయ సహకారాలు అ ందించిన ఆదేశించారు. ఈ ఘటన పై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో మంత్రి కొండా సురేఖ ఫోన్లో మాట్లాడి, దుర్ఘటనకు దారితీసిన పరిస్థితుల పై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం కింద నిబంధనల ప్రకారం కూలీలకు అందించాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సహకారాల పై కలెక్టర్ తో మంత్రి సురేఖ చర్చించారు. మృతులతో పాటు క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం, ఇతర వెసులబాట్లు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షతగాత్రుల కోరిక మేరకు వారికి ఇష్టమున్న చోటే వైద్య సౌకర్యం పొందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తీవ్రంగా గాయపడి వరంగల్ జిల్లా ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని మంత్రి సురేఖ ఆరా తీశారు. ఎంజిఎం హాస్పిటల్ సూపరిండెంట్ కిశోర్ తో ఫోన్లో మాట్లాడి ఆమెకు అందుతున్న వైద్యం పై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కుదుటపడేదాకా చికిత్సను కొనసాగించాలని ఆదేశించారు. స్వరూపకు చికిత్స కొనసాగినన్ని రోజులు ఆమె భర్తకు ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.




## జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై కళా జాతా సాంస్కృతిక ప్రదర్శన ల ద్వారా అవగాహన ప్రదర్శనలు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి.30

మహబూబాబాద్ జిల్లా లోకమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలంలోని బయ్యారం, గంధం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప్పలపాడు, ఎస్ పి తండా, సింగారం గ్రామాలలో జిల్లా డిపిఆర్ఓ గారి ఆద్వర్యం లోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు రవీందర్ గౌడ్, కొమిరె వెంకన్నల ద్వారా కళాజాతా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ కార్యక్రమాలైనా పరిసరాల పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగ్యూ,చికెన్ గునియా ఫైలేరియా, హెచ్ఐవి ఎయిడ్స్, భ్రుణ హత్యలు, సాధారణ ప్రసవాలు గురించి పాటల రూపంలో అవగాహన కల్పించారు.ఎస్పి తండా, సింగారం గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా వుందని, వైద్య పరికరాలను మంచి అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సమాజములోని ప్రతి పౌరుడు బాధ్యత వహిస్తూ కాలువలలో, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం వేయకుండా గ్రామపంచాయతీ వారి కుండీలలో మాత్రమే వేసి వారి గ్రామాలను పరిశుభ్రముగా వుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో గంధంపల్లి వైద్యాధికారి ఉస్మాన్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు పురుషోత్తం, స్థానిక ఎం ఎల్ హెచ్ పి, పవన్, అశోక్, సూపర్వైజర్ కృష్ణ చైతన్య, అన్నామేరి, స్టానిక గ్రామ కార్యదర్శి రాంబాబు, ఆరోగ్య కార్యకర్త సుధారాణి, కవిత, సుజాత, ఆశా కార్యకర్తలు, కళాజాత బృందం, కొమిరె వెంకన్న, రవీందర్ గౌడ్ సత్యనారాయణ, నరేష్ యుగంధర్, రాజ్యలక్ష్మి, కీర్తి, రోజా రాణి, ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

### బిల్లకంటి సూర్యం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మ కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 30 మహబూబబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈరోజు సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆరు గ్యారెంటీలో భాగంగా ప్రజా పాలనలో జరిగిన గ్రామసభలో రైతు భరోసా ఇంద్రమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇవ్వాలని ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి కా.బిళ్ళకంటి సూర్యం మాట్లాడుతూ సేద్యం చేస్తున్న రైతులందరికీ వెంటనే రైతు భరోసా ఇవ్వాలని నిరుపేదలైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని చెప్పిన ప్రభుత్వం సర్వేల పేరుతో పక్కా ఇల్లు ఉన్న వారి పేర్లు 60% వచ్చాయని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల జాగా ఉన్నవారికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అలానే ఇందరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో సర్వేలు నిర్వహించి ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తానని చెప్పిన ప్రభుత్వం సర్వేలో నూటికి 90 శాతం గా భూమి ఉన్న వారిని సర్వే చేయడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు ఇప్పటికైనా ప్రజా పాలన అని పేరు చెబుతున్న ప్రభుత్వం భూమిలేని పేదలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని సర్వేలో రాని పేర్లను వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు వెంటనే రేషన్ కార్డు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ జగ్గన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కొన్ని పథకాలు చిన్నప్పటికిని వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు 4016 రూ//లు ఇస్తానన్న పెన్షన్స్ ఈరోజు వారికి ఇవ్వలేదని వాటిని వెంటనే ఇవ్వాలని అలానే ప్రతి కుటుంబంలో మహిళలకు 2500 రూపాయల స్కీమ్ ఇస్తానని చెప్పి నేటికీ దానిని అమలుకు నోచుకోకపోవడం చాలా దుర్మార్గం అయిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్ని వెంటనే అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల నాయకులు ఉమ్మ గాని సత్యం జక్కుల యాకయ్య గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న భక్తుల కృష్ణ గండుగుట్టయ్య వంగ రమేష్ నరసింహారావు గొడుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రైల్వే అండర్ పాస్ పునరుద్ధరించాలని సిపిఐ మాజీమున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో చేసిన నిరసనకు మరియు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేయగా

### నేడు ఎట్టకేలకు స్పందించి రైల్వే అండర్పాస్ పునరుద్ధరణ పనులు ప్రారంభం

### రైల్వే మరియు మున్సిపాలిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన

### సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 30 మహబూబాద్ జిల్లా కేంద్రంలో 3 మూడవ రైల్వే లైన్ పనులు చేస్తున్నందున ఇటీవల సిగ్నల్ కాలనీ వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ మూసివేయడంతో ఈ ప్రాంతం నుండి వెళ్లే ప్రజలు వాహనదారులు రైతులు పశువులు మేకలు ఇబ్బందులు గురి అవుతున్నారని వెంటనే రైల్వే అండర్ పాస్ తెరవాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆధ్వర్యంలో అండర్ పాస్ ను సందర్శించి నిరసన తెలిపి రైల్వే అధికారులకు విన్నపించగా నేడు ఎట్టకేలకు అండర్ పాస్ పనులు పునరుద్ధరణ చేయడం జరుగుతున్నది ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు రైల్వే అండర్ పాస్ వద్దకు చేరుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అండర్పాస్ మూసివేయడంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు మరియు అండర్ బ్రిడ్జి వద్ద కూడా మూసివేయడంతో ఒకే రైల్వే గేట్ నుండి వేలాదిమంది ప్రజలు విద్యార్థులు రైతులు కార్మికులు ఉద్యోగులు పశువులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు మానుకోట జిల్లా కేంద్రం కావున నిత్యం వేలాదిమంది ఈ రైల్వే గేట్ నుండి మరియు అండర్ పాస్ నుండి వెళ్లనుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైల్వే మరియు మున్సిపల్ అధికారులు స్పందించి అండర్పాస్ పునరుద్ధరణ పనులు చేపట్టడంతో సంతోషం వ్యక్తం చేశారు అనంతరం వెళ్లే మార్గంలో ఉన్న అండర్ పాస్ ను కూడా పునరుద్ధరించాలని ఇలా చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఉండవని చొరవ తీసుకొని రైల్వే అధికారులు ప్రజలకు ఇబ్బందులు కాకుండా చేయాలని కోరారుఈ సందర్భంగా రైల్వే మరియు మున్సిపాలిటీ అధికారులకు పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాంచారి దాసు చిలువేరు వికాస్ ఉప్పలయ్య నాగేశ్వరరావు వెంకన్న ప్రశాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట. స్వాతంత్ర సమర యోధులు, జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వా రావు పేట లో గురువారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని గాంధీ సెంటర్ లో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవ రావు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పూర్వ కో – ఆప్షన్ సభ్యులు ఎస్.కే పాషా,సత్యవరపు బాలగంగాధర్,తగరం రాజేష్,ముళ్ళగిరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మునికి వినతి పత్రం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి30) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగాతాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో గందె రాధిక -శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించి....కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మహనీయునికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అపరాజ ముత్యంరాజు ,ప్రతాప్ తిరుమల్ రెడ్డి , తాళ్ల పెల్లి శ్రీనివాస్, ముక్క రమేష్ , రమాదేవి ,సుశీల ,ఇమ్రాన్ ,డిష్ కుమార్, భాష బోయిన కుమార్ , ఉమామహేశ్వర్ ,ప్రతాప మంజుల కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు చింత శ్రీనివాస్ , పంజాల శ్రీధర్, మోరే మధు, డిష్ రమేష్, అన్నయ్య లింగం, దిల్ శీను ,టిఆర్ఎస్ నాయకులు రమేష్ ,ఎర్ర శ్రీధర్, మొలుగూరి శీను తదితరులు పాల్గొన్నారు



## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం: చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 30

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్ లో కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇటీవలే ఎన్నికైన మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అందరి సహాయ సహకారాలతో అందరినీ కలుపుకొని పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎర్రం శెట్టి అశోక్ కుమార్,తరాల వీరేష్ యాదవ్,యువజన నాయకులు రియాజ్ ఖాన్,బాసంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు



## పరుగుల వీరుడు లింగన్న కాతాలో మరో బంగారు పథకం

**10 కిలోమీటర్లు (క్రాస్ కంట్రీ) 35 నిమిషాల్లో పూర్తి ....**

**తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు రెండు బంగారుపతకాలు .**

**అభినంధించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 30


మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లింగన్న కరీంనగర్ లో జరుగుతున్న మూడవ తెలంగాణా రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పది కిలోమీటర్ల బంగారు పతకం మరియు క్రాస్ కంట్రీ పది కిలోమీటర్లు పరుగుపందెంలో మరో బంగారుపతకాన్ని గెలుచుకున్నారు. విజేతగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మరియు అధికారులు అభినందించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం31,జనవరి,2025

# కవ్వాల్ పులుల రక్షణ ఆభయారణ్యం లో రాత్రి 9:00 నుండి ఉదయం 6:00 వరకు స్థానికేతరుల వాహనాలకు అనుమతి లేదు

**- స్థానికులు వారి గుర్తింపు పత్రాలు వారి వాహన పత్రాలు దగ్గర ఉంచుకొని రావాలి**

**- ఎమర్జెన్సీ ఆర్టీసీ వాహనాలకు మినహాయింపు**






ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 30

కవ్వాల్ అభయారణ్యంలోని అన్ని చెక్ పోస్టుల వద్ద రాత్రి 9:00 గంటల నుంచి తెల్లవారు జామున 6:00 గంటల వరకు స్థానికేతర వాహనాలకు ప్రవేశానికి అనుమతి లేదని అటవీ శాఖ అధికారులు ప్రకటించారు.

ప్రధాన అంశాలు:

–స్థానిక వాహనాలకు అనుమతి: ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలు చూపితే అనుమతి ఉంటుంది.

– ఎమర్జెన్సీ వాహనాలకు మినహాయింపు: ఆర్టీసీ బస్సులు, అంబులెన్స్, ఇతర అత్యవసర వాహనాలు వెళ్లడానికి అనుమతి ఉంటుంది.

–సెజ్ చార్జ్: స్థానిక వాహనాలకు సెజ్ చార్జ్ ఉండదు, కానీ స్థానికేతర వాహనాలకు అనుమతి లేదు.

–వన్యప్రాణుల సంరక్షణ: అడవులను మరియు వన్యప్రాణులను రక్షించేందుకు ఈ నియమాలు కఠినంగా అమలు చేయనున్నట్లు అటవీశాఖ ఎఫ్ఆర్ఓ సుష్మారావు, కారం శ్రీనివాస్ తెలిపారు.

ప్రజలు, వాహనదారులు ఈ నియమాలను పాటించి సహకరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పనులకు తిరుపతి రెడ్డి భూమి పూజ





కొడంగల్ మండల్ జనవరి 30 జనసముద్రం న్యూస్.

పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి మరియు అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ, మరియు స్థానిక అంబేద్కర్ చౌరస్తా విస్తరణ పనులకు భూమి పూజ, ఉన్నత పాఠశాల బాలికల అదనపు గదులకు భూమి పూజ లో పాల్గొన్నా తిరుపతి రెడ్డి. కొడంగల్ డెవలప్మెంట్ ప్రత్యక అధికారి (కాడ) వెంకట్ రెడ్డి,మరియు సంబంధిత అధికారులు ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ కి ముఖ్యఅతిథిలుగా హాజరైన డా,,డోలి సత్యనారాయణ, వేముల వెంకన్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 30

మహబూబాబాద్ పట్టణ పరిధిలో తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావాలనే సంకల్పంతో ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ నిర్వహణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య (పాన్ ఇండియా) సినిమా డైరెక్టర్ సేనాపతి దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమా మహబూబాబాద్ నిర్వహణ కమిటీ నిర్మాత డోలి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా మహబూబాబాద్ టౌన్ సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం సినిమా పోస్టర్ ఆవిష్కరణ కి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ సినిమా సహ నిర్మాత ల నిర్వహణ కమిటీ చైర్మన్ డోలి సత్యనారాయణ, నిర్వహణ కమిటీ కార్యదర్శి వేముల



వెంకన్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్...

# స్పర్శ లెప్రసీ క్యాంపెయిన్ అవగాహన ప్రతిజ్ఞ

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రాసి క్యాంపెయిన్ అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్పర్శ ముఖ్యంశాలను గ్రామస్తులకు వివరించిన గ్రామ మాజీ సర్పంచ్..

స్పర్శ లేని , ఎర్రని రాగి లేదా గోధుమ రంగు గల మచ్చలు , కాళ్ళ చేతులలో తిమ్మిర్లు , చెమటలు రాకుండా ఉన్నటువంటి మచ్చలు చికిత్స ఎం డి టి తో కుష్టి వ్యాధి పూర్తిగా నయమవుతుందని చర్మం పై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండే వాటిని తాగినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు స్పర్శ తెలియకపోతే కుష్టు వ్యాధికావచ్చు మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టి వ్యాధి రహిత భారత దేశ నిర్మూలనలో కలసి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



వడపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ కాంచన లక్ష్మి , కిరణ్ మై హెల్త్ అసిస్టెంట్ , సిహెచ్ సునంద , హెల్త్ అసిస్టెంట్ కే. లలిత , ఐలమ్మ , ఆశాలు మరియు వడపర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గ పాత్రికేయులతో జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 30

ఖానాపూర్ నియోజకవర్గం లోని గల వివిధ పత్రిక రంగంలో పనిచేస్తున్నటువంటి విలేకరుల సమక్షంలో జన సముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా రాష్ట్ర స్టాఫ్ బి సాక్షి రిపోర్టర్ బుర్ర తిరుపతి గౌడ్ మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్నటువంటి సమస్యల పరిమాణాలను ప్రజల వద్దకు అధికారుల వద్దకు నాయకుల వరకు ఎలాంటి సమాచారమైన చేరవేసే బాధ్యత మోస్తున్నటువంటి జర్నలిజానికి ఎంతో రుణపడి ఉన్నామని వారు పేర్కొన్నారు సంస్థ బాగుంటేనే మనం బాగుంటామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టి ఎం హెచ్ డి రాష్ట్ర ఉపాధ్యాఅధ్యక్షులు కొండుకూరి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల్ని అధికారుల వరకు అధికారుల సమస్యలను నాయకుల వరకు నాయకుల సమస్యలను ప్రజల వరకు చేరవిస్తున్నటువంటి జర్నలిజా క్యాలెండర్ ని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తెలంగాణ గలం ఖానాపూర్ నియోజకవర్గ (ఆర్ సి) రిపోర్టర్ ఐలవేణి నరసయ్య పిడిఎస్యు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కనికరపు ప్రభంజనం ధోనోజు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ ఆర్టీసీ రిటైర్డ్ కిషన్ వివిధ పాత్రికేయులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ 77 వర్ధంతి ఘనంగా నివాళులు.. సేవదల్ నాయకులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో గాంధీ పార్క్ ఆవరణలో మహాత్మా గాంధీ వర్ధంతి 77 సంవత్సరాల. కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం సాధించడంలో కీలక పాత్ర పోషించారు ఆయన సత్యం ఆ హింస ను తమ సిద్ధాంతం మూలంగా భావించారు ఆయన పేదరిక నీ తగ్గించడం మహిళల హక్కులను విస్తరించడం అంటరానితనాన్ని అంతం చేయడం వంటి పనులు చేశారు. మహాత్మా గాంధీ చేసిన కొన్ని పనులు 1922 లో సహాయ నిరాక ఉద్యమం 1930లో దండి స్టాల్ మార్చ్ తో ఉప్పు పన్ను సవాల్ చేయడం లో వారికి నాయకత్వం వహించినాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి పెట్టమని పిలుపునిచ్చాడు



గాంధీ యొక్క ప్రసిద్ధి నినాదం డూ ఆర్ డై దేశాన్ని ఉత్తేజపరిచింది. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీని మరియు అనేక ఇతర నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా ప్రతిస్పందించినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం భారత దేశ స్వతంత్ర పోరాటం యొక్క చివరి దిశగా గుర్తించబడింది పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది మరియు బ్రిటిష్ పాలన గణనీయమైన అంతరాయం ఏర్పడింది ఉద్యమం తక్షణమే స్వతంత్రం సాధించినప్పటికీ ఇది బ్రిటిష్ వారిపై ఒత్తిడిని తీవ్రతరం చేసింది మరియు 1947లో భారతదేశం యొక్క అంతిమ స్వతంత్రానికి వేదిక నిలిచింది ఆగస్టు 1947 లో బ్రిటన్స్వతంత్రంఇచ్చింది భారతదేశంలో అక్టోబర్ రెండు గాంధీ జయంతి జాతీయ సెలవు దినంగా ప్రకటించారు మరియు వలస పాలన అనంతరం భారతదేశం లో గాంధీ ని జాతిపితగా పరిగణిస్తారు భారతదేశ యొక్క ఉద్యమ సమయంలో మరియు అనేక దశాబ్దాలలో అతను సాధారణ ంగా బాపు అని కూడా పిలవబడ్డాడు దీనికి అర్థం తండ్రి ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లైక్ అహ్మద్ జిట్ట వేణుగోపాల్ రెడ్డి వెంకట్ నాయక్ సోమ రవీందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ సేవాదళ్ టౌన్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు పిట్టల వెంకటేష్ ఓబిసి అధ్యక్షులు కల్య నాగరాజ్ వస్తువుల సాయికిరణ్ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి చైర్మన్ రాజు గోమారి ఎల్లారెడ్డి ఎండి కరీం హిర కార్ శ్రీనివాస్ వర్రీ నరసింహ యాదవ్ వేషాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 420 రోజులు 420 పథకాలు బూటకపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

## కాంగ్రెస్ నాయకుల అబద్ధపు ప్రచారం నమ్మొద్దు అంటున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాతా గణేష్.

జనసముద్రం న్యూస్ జనవరి 30

మహబూబాద్ జిల్లా బయ్యారం మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మకండి ఇందిరమ్మ ఇల్లు అని కమిటీలు ఏర్పాటు చేసి కొన్ని పేర్లు సెలెక్ట్ చేసి గ్రామ సభల ద్వారా ఎలిజిబుల్ పేర్లు అనౌన్స్ చేసి తీరా వచ్చేసరికి ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని ప్రచారం చేస్తారు. మా చేతుల్లో ఏమీ లేదని తెల్చి చెప్పి ఎలక్షన్ కోడ్ అమల్లో లేకపోతే కచ్చితంగా ఇండ్లు మంజూరు చేసే వాళ్ళమని ప్రచారం చేస్తారు.ఆల్రెడీ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వానికి సంబంధించిన ఏ పథకాలు లబ్ధిదారులకు చేకూరవని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇంకా నమ్మబలికే విషయంలో ముందుండి ప్రచారం చేస్తున్నారని ఇలాంటి బూటక ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మకూడదని తెలియజేశారు. గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ



ఇండ్ల విషయంలో పొరపాట్లు జరగడం వల్ల నిజమైన లబ్ధిదారులకు ఎంపిక చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి పై ఆఫీసర్లకు పంపించడం జరిగింది. పొరపాట్ల వల్ల జరిగిన లబ్ధిదారులకు పేర్లు మార్పులు చేర్పులు చేయడం కుదరదు అని పై అధికారులు తేల్చి చెప్పడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పై అధికారులను వివరణ కోరగా మాకు ఎలాంటి ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వలేదని తేల్చి చెప్పారు ఈలోపు ఎమ్మెల్సీ ఎలక్షన్లు బీసీ గణన తర్వాత సర్పంచ్ ఎలక్షన్ ఆ తర్వాత జెడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లు ఎలక్షన్లలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండటం వల్ల ఏ పథకాలు అమలు జరగవని తేల్చి చెప్పడం జరిగింది ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన మాటలు ప్రజలందరూ నమ్మవద్దని తెలియజేయడం జరిగింది. కచ్చితంగా బయ్యారం మండలంలో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క సర్పంచ్ పదవి కూడా రాకుండా చేస్తామని ఆయన తేల్చి చెప్పడం జరిగింది ఇప్పటినుండి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఎలక్షన్లలో ఉత్సాహంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రం

జనసముద్రం న్యూస్ హన్మకొండ
జనవరి 30:

**ఓ మహాత్మా...**
**ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు..**
**ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు..**
**ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు..**
**ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు..**

ఓ మహాత్మా... మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోతెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం..

అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు.

దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను



మళ్లీ అప్పుల పాలు చేసింది. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు. ఓవైపు రుణమాఫీ మోసం.. మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయి.

మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు. చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు.

420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదు..

ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను,2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము.

# ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావు-సింగబోయిన మల్లేశం ..

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి–

భువనగిరి: తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైన కావని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అధికార ప్రతినిధి సింగబోయిన మల్లేశం అన్నారు. బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సర్వ సభ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని విద్యాధికారులకు వినతి పత్రాలు సమర్పించడం కోసం ఆదేశాలు చేయడం జరిగింది. ఆదేశాల మేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు 15 రోజుల పరీక్షల ముందు ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ముందస్తుగా ఇలాంటి ఏర్పాట్లు



చేస్తే స్వాగతిస్తామని అన్నారు. ఇలా ముందస్తు కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనై అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ స్పందించి ఈ విషయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రాక్టికల్, థీయిరీ సెంటర్లకు అనుమతి ఇవ్వమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తిరిగి ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జాయింట్ సెక్రటరీ మదిర మల్లేశం, దరిపల్లి ప్రవీణ్,జంగయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేశం, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా 420 హామీల పైన గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.30)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిగాహాజరైనబిఆర్ఎస్పార్టీరాష్ట్ర నాయకులు చింతలవెంకటేశ్వర్రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్,కేటీఆర్ ని విమర్శించే హక్కు కోమటిరెడ్డి కి లేదు.అరు గ్యారంటీ లా అమాల్లో ప్రభుత్వం విఫలం.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టి ఎడాది గడుస్తున్నా అరు గ్యారంటీ లని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది.భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చినా సీఎం రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని తెలిపారు.కొన్ని రోజులు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని,కొన్ని రోజులు హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ ప్రజలకు ఇస్తానన్న హామీలను పక్కన పెట్టి ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్న రేవంత్ సర్కర్.ఒకటో తారీఖున జీతాలు రాలే,పంద్రాగస్టున పంటరుణం మాఫీకాలే, బస్సుల్లో సీట్లు దొరుకుతలే,ఆటో కార్మిలకు ఇస్తాన్న 12,000 జడ లేదు,వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న



12,000 జడ లేదు,రైతు భరోసా పైసలు ఇంతవరకు పడలే,రైతు బీమా ఊసే లేదు,ఇందిరమ్మ ఇండ్లు అస్సలే లేవుపెంచుతానన్న పించనుజాడలేలేదు,కళ్యాణలక్ష్మిలో తులం బంగారం తూకానికెక్కలే,420రోజులుదాటినాఆరు గ్యారంటీలు అమలుకాలే,నువ్చేసేఅప్పులకు అంతు లేదు,కేసీఆర్ కిట్ జాడలేదు,అమ్మవడి అయిపులేదు,మహిళలకు నెలకు2500జడలేదు,న్యూట్రిషన్కిట్మటుమాయం, కాలేజ్అమ్మాయిలకుస్కూటీలుజడలేవు,పాఠశాలలలో పిల్లలకు అల్పాహారం అటకెక్కింది.రైతులకు ఇస్తానన్నా నాణ్యమైన 24 గంటల కరంటు కట్.వడ్లకు ఇస్తానన్నా బోనస్ ఊసే లేదు.నిరుద్యోగ భృతిజాడలేదు.దళితబంధువులకురా౦..రా౦.రాష్టం లో 200 యూనిట్ల ఉచిత కరెంట్ జాడే లేదు. గురుకులాల్లో పురుగులన్నం,నీళ్ల చారు.నీ అబద్ధాలకు అడ్డులేదు.నీ నోరుకు అదుపు లేదు.నీ అరాచకాలకు ఎదురులేదు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మీడియాను గొంతు నొక్కి,మీరు గొంతు చించుకొని మైకు ముంగట గప్పాలు కొట్టుడు బూతులు తిట్టడం తప్పా,మీరు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,రాష్ట్ర రైతన్నలకు చేసిందేమీ లేదు రేవంత్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర ప్రజలు,కనబడటం లేదా వారి గోస వినబడడం లేదా రేవంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,సింగిల్ విండో నోముల పరమేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వళ్లపు విజయ్,బతక అశోక్,బామరపుబాలరాజు,పండుగకిరణ్, దాండబోయినబాలరాజు,గంజిసందీప్కుమార్,గాజులనవీన్,skయాకూబ్,షరీఫ్,మోతేమనోహర్,భాషీర్, లక్ష్మణ్,నరసింహ,పల్లేపాటి కొండల్,సామల చంద్ర మోహన్,నాగారం నరేష్,మిర్యల శేషు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి, కొమటిపల్లి లోవ్యవసాయ సాగు ఖర్చు ల గురించి వ్యవసాయ అధికారుల పర్యటన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ జనవరి 30

మహబూబబాద్ జిల్లాలో వ్యవసాయ అధికారులు పర్యటన హైదరాబాద్ నుండి కాస్ట్ అఫ్ కల్టివేషన్ స్కీం డైరెక్టర్ డాక్టర్ ఆర్ విజయ కుమారి, ఫీల్డ్ ఆఫీసర్ డా డి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ స్టాటిస్టిషన్ ఉదయ్ కుమార్, మరియు ఫీల్డ్ సూపెర్వైసర్ రాంచరణ్ డేటా వెరిఫికేషన్ లో భాగా౦గ ఈ రోజు ఇక్కడ కేసముద్రం మండలం లోని ఇనుగుర్తి గ్రామం లో సంగెమ్ సతీష్, సదానందం,రైతుల వరి, ప్రత్తి మరియు పసుపు మరియు కోమటిపల్లి గ్రామములో ఎం సురేష్,ఎన్ కుమార్ రైతుల వరి, ప్రత్తి పొలాలను సందర్శించి నారుమడి నుండి చిరుపొట్ట దశ వరి లో, ప్రత్తి మరియు పసుపు అన్ని పంటలలో ఇంతవరకు రైతు వెచ్చించిన అన్ని ఖర్చుల వివరాలు అడిగి తెలుసుకొని దాని లోని మెళుకువలు రైతుల కు సూచించటం జరిగినది. అదేవిదంగా ఈ



గ్రామం లోని కౌలు ధరలు అడిగి తెల్సుకున్నారు, ఈ సెంటర్ ఏ ఈ ఓ జి నరేష్ , గ్రామములలో ప్రతి రోజు రైతుల వద్దకు వచ్చి డేటా తీసుకొంటారు. డైరెక్టర్ అఫ్ సి సి ఎస్ డా ఆర్ విజయకుమారి గారు, ఫీల్డ్ ఆఫీసర్ డా డి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ ఓ ఫీల్డ్ నోటుబుక్, రిజిస్టర్ల లోని డేటా లోని లోటుపాట్లు పరిశీలించి కొన్ని సూచనలు ఇచ్చినారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత ఇందారం జట్టు

జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 30:


జైపూర్ మండల కేంద్రంలో గత 20 రోజులుగా కొనసాగుతున్న వి వి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ గురువారం రోజున నిర్వహించారు, వివి క్రికెట్ టోర్నమెంట్లో జైపూర్ మండల వ్యాప్తంగా సుమారుగా 32 జట్లు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు, ఫైనల్ మ్యాచ్ లో ఇందారం-కాన్కూర్ జట్లు తలపడగా ఇందారం విజేతగా నిలిచింది, క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా హాజరైన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఫైనల్ మ్యాచ్ లో గెలిచిన ఇందారం జట్టుకు ట్రోఫీ నగదు బహుమతి అందజేసిన అనంతరం మాట్లాడుతూ జైపూర్ మండల కేంద్రంలో వివి క్రికెట్ నిర్వహించడం చాలా





ఆనందంగా ఉందని యువత క్రీడలపై ఆసక్తి నీ పెంపొందించుకోవాలని ఆటలలో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని గంజాయి డ్రగ్స్ వంటి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి గాంధీ గారికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు





జనసముద్రం న్యూస్ జనవరి 31

నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్

హుజూర్నగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి పూలమాలలు వేసి అనంతరం ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు దాటినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మరియు 420 హామీలను వంద రోజుల్లో అమలుపరుస్తామని ప్రజలకు వాగ్దానం చేసి దొంగ మాటలతో అధికారంలోకి వచ్చి 420 రోజులు అయ్యి ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు పరచకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అధికారం అనుభవించుకుంటూ పబ్బం కడుపుకుంటూ ప్రజల సమస్యలుపట్టించుకోకుండాకాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈరోజు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీ గారికి వినతి పత్రం అందిస్తూ దానిలో ప్రజల యొక్క సమస్యలను పట్టించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ నెరవేర్చే బుద్ధిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి కల్పించాలని గాంధీ గారికి వినతి పత్రం అందించారు .

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ ,డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, ములకలపల్లి రాంబాబు పారేపల్లి నరసింహారావు రామిశెట్టి రాము , సిగ సత్యనారాయణ,గొబ్బి రాము, జడ అంజి, చికాకోల్ల శ్రీనివాస్ చారి ,,ఎస్కే రఫీ ,కస్తాల రామకృష్ణ, వేముల అఖిల్ అమ రోజునాగరాజు తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కార్యక్రమానికి తరలి రండి ఎమ్మార్పీఎస్ గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ

మహబూబాబాద్ జిల్లా, గంగారం జనవరి 30:

జనసముద్రం న్యూస్ రిపోర్టర్

గంగారం మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న మాదిగ బిడ్డలు అందరూ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ ను అమలు చేయాలని మన మాన్యులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ తరలి రావాలని గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ కోరారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజికంగా .ఆర్థికంగా రాజకీయంగా అంటరాని తనంతో భాధపడుతున్న కులాలను షెడ్యూల్డు కులాలు గా రాజ్యాంగంలో పొందుపరచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాల అభివృద్ధి చెందాలని విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది.అలాంటి రిజర్వేషన్ ఫలాలు



షెడ్యూల్ కులాలలోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం అందాలనే సామాజిక న్యాయం కోసం ఎస్సి వర్గీకరణ చేయాలని గత 30 సం.రాలుగా మంద కృష్ణమాదిగ నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందని ఈ పోరాట ఫలితమే ఎస్సి వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని సుప్రీం కోర్టు రాష్ట్రాలకు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగిందని.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ ఫిబ్రవరి 7 న వెయ్యి గొంతులు లక్ష డప్పుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరూ మాదిగ బిడ్డలు చంకన డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సురేష్ మాదిగ కోరడం జరిగింది

# మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.30)

జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బద్దం అంజిరెడ్డి మృతి చెందడం జరిగింది.మృతదేహానికి నివాళులు అర్పించి,కుటుంబసభ్యులనీ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.వారితోపాటు మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# గిరిజన తండాలో ఉచిత వైద్య శిబిరం కు విశేష స్పందన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ జనవరి 30

మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో సబ్ స్టేషన్ తండాలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు గిరిజనులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మానుకోట జిల్లా కేంద్రంకు చెందిన శ్రీసత్య లయన్స్ కంటి దవాఖాన, శ్రీ విజయాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ క్యాంపుకు విశేష స్పందన లభించింది. వృద్ధులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో విచ్చేసి తమ ఆరోగ్య సమస్యలు తెలుపుకున్నారు. శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, బేరా సోసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, విజయ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలనుంచి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, ఎండి జనరల్, బీపీ, షుగర్, మూత్ర పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు చేసి, మందుల పంపిణీ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి బిగ్ టీవీ యాజమాన్యం ప్రజలలో అవగాహన, వైద్య శిబిరం యొక్క కవరేజీని చూపించి తనదైన శైలిలో ఉచిత వైద్య శిబిరం ను విజయవంతం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా కేంద్రం, కాకుండా ఉమ్మడి





రాష్ట్రాలలో బిగ్ టీవీ 174 క్యాంపులు నిర్వహించింది. మరియు మహబూబాబాద్ జిల్లాలో మాకు సహకరిస్తున్న బిగ్ టీవీ యాజమాన్యానికి ధన్యవాదాలు. ఇలాంటి మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు, మరియు అవగాహన కల్పిస్తున్న మా తోటి బిగ్ టీవీ, శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ లకు ధన్యవాదములు. అదేవిధంగా కేసముద్రం మండల డాక్టర్లు శ్రీకాంత్ మాట్లాడుతూ మా మండలంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం మాకు, మా మండల ప్రజలకు చాలా సహాయపడుతుంది. మీరు ఇలాంటి సీజన్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి చేస్తున్నందుకు ధన్యవాదాలు అని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్యక్రమంలో శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, శ్రీ విజయ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయశ్రీ, ఎమ్ఎల్హెచ్పి డాక్టర్ శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి అంబటి మహేందర్ రెడ్డి, బిగ్ టీవీ జిల్లా ప్రతినిధి యశ్వంత్, వీరేందర్, నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, ఎన్జీఓ ప్రతినిధి బాకీశాల వెంకటేష్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, జీఎన్ఎమ్ వాంకుడోత్ వెన్నెల, ఏఎన్ఎమ్ రజిత, ఆశ వర్కర్స్ శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ తరాల వీరేష్, గుగులోత్ వీరన్న, గుగులోత్ సేవేందర్, మాజీ సర్పంచ్, రాజశేఖర్, కృష్ణ, తరుణ్ నాయక్, సబ్ స్టేషన్ తండా ప్రజలు, యువకులు, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మంత్రి పొన్నం ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన.ఎర్రోళ్ల శ్రవణ్. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం.



జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి 30:

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు శ్రీపతి అనిత భర్త రవీందర్ గౌడ్ కి ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ 47500 రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ గ్రామా శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడానికి ఉద్దేశించబడిందని గత ప్రభుత్వముఈచెక్కులనుసరైనసమయంలోఅందించలేకపోయింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతి పేదవారికి చెక్కులు అందించి ఆర్థికసహాయం రూపంలో పెద వారి ఇంటికితోడుగా నిలుస్తుంది అన్నారు.

ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు డబ్బుతో ముడిపడిన సమస్య ఏదైనా పెద్దదే! ఇక, అది కుటుంబ సభ్యుల అనారోగ్యానికి సంబంధించినదైతే.. వారి వ్యధకు అంతే ఉండదు.దీర్ఘకాలిక రోగాలు కావొచ్చు, ఊహించకుండా వచ్చి పడే జబ్బులు కావొచ్చు.. ఇంటిని ఒంటిని గుల్లచేసి పారేస్తాయి.చివరకు అప్పులపాలు కూడా చేస్తాయి.ఇలాంటి వారికోసం తెలుగు రాష్ట్రాల్లో.. ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నప్పటికీ.. కొన్ని జబ్బులను ఈ పథకంలో చేర్చలేదు.దీంతో.. అనివార్యంగా డబ్బు ఖర్చు చేసుకొని వైద్యం పొందాల్సి ఉంటుంది.అప్పులు కుప్పలైనా.. ప్రాణం ముఖ్యం కాబట్టి అందినకాడ తెచ్చి వైద్యం చేయిస్తారు.ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారికి ఆఖరి ఆశాదీపం ఏదైనా ఉందంటే.. అది ముఖ్యమంత్రి సహాయ నిధి. వైద్యం కోసం చేసిన ఖర్చును పరిశీలించి.. ఆ దరఖాస్తుకు అర్హత ఉందని భావిస్తే.. తగిన మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీపతి అనిత,రవీందర్ గౌడ్.

కార్యక్రమం భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చైతన్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. శ్రీపతి మొగిలి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుఎర్రోళ్లశ్రావణ్కుమార్,ఎర్రోళ్ల చిరంజీవి.రాజేష్. సురేష్. పల్లె రాకేష్ మాట్ల రాజయ్య. మల్లికార్జున్. రాజ్ కుమార్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 30)
డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ టీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రజలు. ప్రయాణికులు.. ఆర్టీసీకి సంబంధించి సమస్యలు, సలహాలు, సూచనలు, ఫిర్యాదులను 9491547320 నెంబర్ కు కాల్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తద్వారా ఆర్టీసీ సేవలను అభివృద్ధి పరుచుకునే అవకాశం కల్పించాలని డిఎం రవీంద్రనాథ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఊహల కందని హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిందని జన్నారం మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం జనవరి 30
గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బి ఆర్ ఎస్ బైక్ ర్యాలీ చేసి అనంతరం నేడు గాంధీ జయంతి సందర్భంగా గాంధీకి వినతిపత్రం ఇస్తూ నేటికీ కాంగ్రెస్ పార్టీ గెలిచి 420 రోజులు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నరం లేని నాలికల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుపేదలకు రైతుబంధు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి తులం బంగారం దళిత బంధు 500 కే సిలిండర్ ప్రజలకు ఇస్తామని ఆశ చూపి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాక తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిందేమీ లేదని జన్నారం మండలంలోని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం కనులు తెరిచి పేదలకు తెలంగాణ రాష్ట్రంలో హామీలు ఇచ్చిన



పథకాలన్నీ అమలుచేసి పేరు దక్కించుకోవాలని లేనియెడల అచ్చే ఐదేళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని జన్నారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారు

## మధ్యాహ్న భోజన విషయంలో మెనూ పాటించాలి:-ఎంఈఓ నాగయ్య.



జనసముద్రం న్యూస్ ,పినపాక, జనవరి 30.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని వివిధ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య తనిఖీ చేశారు.మండల పరిధిలోని కొత్తూరు, అడవిరామవరం, రెడ్డిగూడెం, దుగినేపల్లి ప్రాథమిక పాఠశాలలను, భీమవరం, చెగర్శచల, ముకుందాపురం, భూపతిరావుపేట ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలోని పిల్లల వర్క్ షీట్లను తరగతి వారీగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన వర్కర్లకు మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు. పాఠశాలలోని పిల్లల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు.
ఈకార్యక్రమంలోసీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ,సీఆర్పీలుదుబ్బముకేష్,కొమరం పాపారావు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు:-తాసిల్దార్ అద్దంకి నరేష్.



జనసముద్రం న్యూస్ ,పినపాక, జనవరి 30.
ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సెక్రెటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఉండాలని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మార్చ్ నెల 3న కౌంటింగ్ అయిన తరువాత కూడా గ్రామాల్లో ఎటువంటి సమావేశాలు, సభలు, ర్యాలీలు ఏర్పాటు చేయరాదన్నారు. అలా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రమేష్, సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో ప్రమాదం మరణించిన మహిళలు



జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి30:
గోవర్ధనగిరి ఉపాధి హామీ పనుల్లో మరణించిన వారి పట్ల మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు సంఘటనలకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఘటనకుకారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా రావలసిన ఇన్సూరెన్స్ మొత్తాన్ని వీలైనంత త్వరగా వారి కుటుంబాలకు అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది

## ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు చెల్లించాలి:- ఏపీవో వీరభద్ర స్వామి.

## వేతనాలు అందడం లేదని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత




జనసముద్రం న్యూస్, పినపాక, జనవరి 30.
పినపాక మండలంలో గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది పనులు చేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు అందించకపోవడంతో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిరసన తెలుపుతూ ఎంపీడీఓ రామకృష్ణ కి వినతి పత్రాన్ని అందజేశారు.
ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు ఏపీవో వీరభద్ర స్వామి తెలిపారు. అనంతరం ఏపీవో మాట్లాడుతూ రెండు, మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతోఅప్పులుచేస్తూకుటుంబాన్నిపోషిస్తున్నామ న్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలతోపాటు ఇకపై ప్రతి నెలా సమయానికి జీతాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీఏ లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి :

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి, 30.
మహబూబబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.
గురువారం ఐడిఓసి కార్యాలయంలోని తన చాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి, అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే థియరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు 40 కేంద్రాలు, థియరీ పరిక్షలు 20 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. థియరీ పరీక్షలకు గాను జిల్లాలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో 4392 మంది రెండవ సంవత్సరంలో 4910 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.
అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం,మెడికల్‌శిబిరాలు,ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలనిఅనుబంధశాఖలఅధికారులను ఆదేశించారు.
ఈసమావేశంలోఆర్.డి.ఓకృష్ణవేణి,జిల్లాఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి డి.ఎం. ఎం.శివప్రసాద్,విద్యాశాఖఎ.సి.జి.ఈఎం.శ్రీరాముల ు,పోస్టల్ అధికారి గోపాలకృష్ణ, మునిసిపల్ డి.ఈ సి.హెచ్. ఉపేందర్, ఎన్.పి.డి.సి.ఎల్ అధికారి బి. రాజ్యలక్ష్మిమరియుసంబంధితఅధికారులుపాల్గొన్నారు

## 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

## -మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.30)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:
420 హామీలు ఇచ్చి420 రోజులు పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ వారు అన్నారు.బీబీనగర్ మండల కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బొక్క జైపాల్ రెడ్డి,రచమల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు తోపాటు 420 హామీలు ఇచ్చి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఈరోజుకి 420 రోజులు పూర్తవుతున్న సందర్భంగా అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంకి ప్రజలు బుద్ధి చెప్తారని.2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.డిక్లరేషన్ల పేరుతో,హామీల పేరుతో,గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను ఇచ్చింది.ఎన్నికల్లో విజయం సాధించి,అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపైరకరకాలసాకులతో కాలం వెళ్లదీస్తూ,కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించేప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు.కానీ ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ నాయకులు కూడా హాజరు అయ్యారు.అది మరిచారు.మానవతా దృక్పథంతో ఆలోచించి.ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు.గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు,పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు కెసిఆర్ పెంచారు.మేనిఫెస్టోలో పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4 కేజీలనుంచి6కేజీలకుపెంచడంజరిగింది.కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి,ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు బియ్యం ఇచ్చాము.2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచాము.5 ఎకరాలు ఉన్న చెలక భూమిని 7.5 ఎకరాలకు పెంచాము.కెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము.రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మకకార్యక్రమమనిఎన్నడూచెప్పుకోలేదు.బాండ్ పేపర్లు,అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు.రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు.ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వాన్ని,ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు.నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.కెసిఆర్ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము.కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ని,కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ అధికారంలో కొచ్చిన 100 రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు.మోసపోయిన ప్రజల తరుపున బిఆర్ఎస్ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావు.మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా లాక్ డౌన్ లో కూడ నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కెసిఆర్ 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు.రైతు భరోసాకు 15 వేలు,రైతు కూలీలకు 12 వేలు అని మాట మార్చి రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి,మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు.అప్పుడు అన్న వస్తుందా ! లేక స్థానిక ఎన్నికల ముందు డ్రామేనా ?అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి15,000 ఇస్తామని చెప్పి రైతు భరోసాగా పేరు మార్చాడే తప్ప ఆ 10,000 కూడా ఇవ్వకుండా మూడు పంటలు ఎగ్గొట్టాడు.రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా నాట్లు పడే సమయంలో క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలోజమచేసినఘనతకెసిఆర్ ప్రభుత్వానిది.మీ అబద్ధపు హామీలను నమ్మినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు.30 మందికిపైగాచేనేతలుఆత్మహత్యలుచేసుకున్నారు.
గురుకులాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణంపాలయ్యారు.కెసిఆర్ప్రభుత్వంలోఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ...చేనేతలకు ఉపాధికల్పించివారికీఆర్థికసహాయంఅందించేవారు. ఇప్పుడు బతుకమ్మ చీరలు లేవు,చేనేతలకు ఉపాధి కూడా లేదు.గ్రామ సభలల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించిన రైతులను పోలీసులతో,కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు.దొంగ కేసులు పెట్టిస్తున్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం.పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఇందిరమ్మ కమిటీలు పెట్టి ఇల్లు లేని పేదలు కిరాయి ఇంటిలో ఉంటే ఆ ఇల్లు దాబా అయితే వారికి పథకం వర్తించదట! అంటే ఆ ఇల్లు వారి సొంతమా ? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారు.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు మరియు రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా జనవరి 30 వరకు 420 రోజులు అయినా నాలుగు హామీలు కూడా పూర్తిగా నెరవేర్చనందుకు బేషరతుగా క్షమాపణలు చెబుతూ మోసపోయిన ప్రజలకు ఇకనైనా న్యాయం చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

## గేట్ మీటింగ్ లో పచ్చిపాల ఉపేంద్ర గారు సిఐటి జిల్లా అధ్యక్షులు శీలం శీను మాట్లాడుతూడ్రైవర్ల జీతభత్యాల గురించి చర్చ

జనసముద్రం న్యూస్ జనవరి 31 హుజూర్నగర్
నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్
గేట్ మీటింగ్ లో డ్రైవర్లు అందరూ జీతభత్యాల గురించి చర్చించుకోవడం జరిగినది 8 గంటల పని విధానం మరియు జీతాలు మరియు అలవెన్స్ గురించి డ్రైవర్ల అందరూ మాట్లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేంద్ర గారు సిఐటియు జిల్లా అధ్యక్షులు శీలం శ్రీను గారు మాట్లాడుతూ 12 గంటల పని విధానాన్ని ఖండించారు గతంలో ఎన్నడు లేని విధంగా 12 గంటల పని విధానం మాకు వద్దని డ్రైవర్ అందరూ చెప్పడం జరిగినది 8 గంటల పని విధానం కావాలని డ్రైవర్ల అందరూ తెలియజేశారు రేపు ఉదయం రైస్ మిల్ అసోసియేషన్ లో అధ్యక్ష కార్యదర్శులుజీతాలుఅలవెన్స్‌చర్చలకుపిలుపునివ్వడం జరిగినది కావున మన డ్రైవర్ల అందరూ ఉదయం రేపు10 గంటల 30 నిమిషాలకు అందరూ



రావాలని పిలుపునివ్వడం జరిగినది చర్చలు విఫలమైతే సమ్మెకు దిగడానికైనా సిద్ధంగా ఉన్నామని అందరూ డ్రైవర్లు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చలువాది సైదులు సిఐటియు అధ్యక్షులు చింతకాయల పర్వతాలు ప్రధాన కార్యదర్శి ఎర్రయ్య ఇంటి తిరపయ్య బండ వెంకట్ రెడ్డి వెంకన్న మరియు తోటి డ్రైవర్ల అందరూ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలలో 4గ్యారంటీలు విజయవంతంగా అమలు చేసింది

## -మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్,(జనవరి.30):
ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలల్లో నాలుగు గ్యారంటీ లు విజయవంతం అమలు చేశారాని,1.రూ.500లకేగ్యాస్‌సిలిండర్.2.రాష్ట్రవ్యాప్తంగా మహి?ళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం3.రైతు భరోసా
ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.12,000 పెట్టుబడి సాయం.4.గృహజ్యోతి ఈ పథకం కింద ఇళ్లల్లో వాడే 200 యూనిట్ల కరెంటు ఉచితం.అంతే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి కి,ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడమే ముఖ్య ఉద్దేశంగా మన ముఖ్య మంత్రి,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీల అమల్లోకి 'మహాలక్ష్మి' స్కీమ్ మొదలైంది.
రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వటంతో పాటు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అనేది చాలా సంతోషంగా ఉందన్నారు.
ఇప్పటికే రైతుబంధు నిధులు కూడా రైతు భరోసా ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్ ఇవేకాకుండా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు,ఇందిరమ్మ ఇళు ,, పెన్షన్ల పెంపు కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని అంతే కాకుండ ప్రతి వార్డు అధికారులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటి సభ్యులు కూడా ప్రతి వార్డులో ఉన్న నిరుపేద ప్రజలను గుర్తించి వారికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని,గడిచిన సంవత్సర కాలంలోనే ఇచ్చిన 6 సంక్షేమ పథకాల్లో 4 పథకాలను అమలులోకి తెచ్చిన ఏకైనా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలిపారు.బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కడుపు మల్లేష్ కుత్తడి రవీందర్,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నాగరాజు,డీసీసీకార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మాజీ రైతు సామానవ్య అధ్యక్షులు అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వెంకట రమణ,మాజీ ఆలయ చైర్మన్ చిత్తరి యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సల్లూరి నర్సింగ్ రావు,కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి,మాజీ ఆలయ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్,సీనియర్ నాయకులు కాయుమ్ మల్లేష్ యాదవ్,రహీమ్,మాధవ్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ నాయకులుసాయిచరణ్‌రెడ్డి,మేకలసునీల్,సల్మాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెరుకు అభివృద్ధి కమిటీ (CDC) ప్రమాణ స్వీకారం



జనసముద్రం న్యూస్,(జనవరి.30):
నేడు మర్కల్ అశోక్ గార్డెన్స్ లో చెరుకు అభివృద్ధి కమిటీ (CDC) ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథి గా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు హాజరయ్యారు. చైర్మనగా ఇర్షాద్‌ఉద్దిన్ డైరెక్టర్లుగా పీర్ రెడ్డి & నరేందర్ రెడ్డి గారు MLA మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్థానికంగా ఫ్యాక్టరీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉంటుంది కానీ ఎప్పుడుకూడా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన ఏ ఒక్క నాయకుడు కూడా దీనికి ఛైర్మన్ కాలేదు. ఎమ్మెల్యే గారు దీని కోసం 9 నెలలుగా సీఎం, మంత్రి గారితో వ్యక్తిగతంగా మాట్లాడి ఎంతో మందితో కొట్లాడితే ఈ పదవి వచ్చిందని తెలిపారు.
గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని 10 యేండ్లు వెనకకి నెట్టేసారు. ఇప్పుడిప్పుడే దారిన పెడ్తున్నానని అన్నారు. చెరుకు రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్నీ విధాలుగా రైతులకు సహాకరించాలని ఛైర్మన్‌గారికి,గాయత్రిషుగర్స్ యాజమాన్యానికి తెలిపారు.

# మాజీ సర్పంచ్ పంపరి కిష్టయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల







యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.30)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జమీలాపేట్ మాజీ సర్పంచ్ పంపరి కిష్టయ్య హఠాన్మరణం చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కిష్టయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారితోపాటు మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ సంకురి నాగరాజు,సీనియర్ నాయకులు నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,పంజాల రమేష్ గౌడ్,జక్కి నాగేష్ దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి,శెట్టి నరేష్,జక్కి నరసింహ,స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండిపడి గీత కార్మికుడికి గాయాలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ జిల్లా చొప్పదండి
మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.
గుమ్లాపూర్ గ్రామానికి చెందిన పెరుమండ్ల శ్రీనివాస్ (40) గీత కార్మిక వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.
బుధవారం కల్లు తీసేందుకు తాటి చెట్టుపైకి ఎక్కిన శ్రీనివాస్ అకస్మాత్తుగా పై నుండి జారి కింద పడటంతో స్థానికులు గమనించి తీవ్ర గాయాలతో ఉన్న శ్రీనివాస్ ను కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# మాజీ ఎంపీపీ మాతృమూర్తికి శ్రద్ధాంజలి ఘటించిన తంగళ్ళపల్లి రవికుమార్




యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.30)
జనసముద్రం న్యూస్ వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాతృమూర్తి అయిన నూతి అండాలు ఇటీవల మరణించడం జరిగింది.గురువారం రోజున వారి స్వగృహం గోకారంలో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి,మాజీ ఎంపీపీ రమేష్ ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్

# సామూహిక అక్షరాభ్యాసాల కరపత్రం ఆవిష్కరణ




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా నిర్వహించే సామూహిక అక్షరాభ్యాసాల కరపత్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ట్రస్మా నాయకులు ఆవిష్కరించారు ఈ మేరకు ఫిబ్రవరి 3న వసంత పంచం ఉండడంతో ఆలయ ఆలయ కమిటీ ట్రస్మా ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాట్లను చేశారు ఈ సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ భక్తులు వసంత పంచమి రోజున అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ మాట్లాడుతూ సోమవారం ఫిబ్రవరి 3న ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని తెలిపారు ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు సాయంత్రము పల్లకి సేవ ఉయ్యాల సేవ ఉంటాయని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమల్ల గంగయ్య గౌడ్, చందు, రెయిన్బో ఈవెంట్ నిర్వాహకులు గంధం నరేష్ ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రము ఆనంద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కునమల్ల దేవానంద్ కరస్పాండెంట్లు నాగోతు వినోద్ కుమార్ తమ్మడి కనకరాజు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# కె.ఎం షఫీవుల్లా గారి దాతృత్వానికి పలువురి అభినందనలు



జనసముద్రం న్యూస్ అనంతపురం జనవరి 31
చిన్నారి ఆడుకునే సమయంలో వేడి నీళ్లు ఒంటి మీద పడి తీవ్ర గాయాలు పాలైన చిన్నారికి జామియా మసీదు ముతవల్లి కే.ఎం షఫీవుల్లా ఆర్థిక సాయం అందజేశారు. మూడు రోజుల క్రితం అనంతపురం పాతవురు రాణి నగర్ కు చెందిన ఎలక్ట్రిషన్ దాదా ఖలీందర్ , మొబీన దంపతుల కుమార్తె ఆఫీయా ఒంటి మీద వేడి నీళ్లు పడి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన అనంతపురం నగరంలోని హాస్పిటల్ కు తీసుకెళ్లగా వారు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. మంచి వైద్యం చేయించాలంటే దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరగా రాష్ట్ర ముతవల్లిల అధ్యక్షుడు కె.ఎం షకీల్ షఫీ గారి సూచన మేరకు వారి తండ్రి అల్ హాజ్ షఫీవుల్లా గారు , సీనియర్ అడ్వకేట్ రెహమాన్ సాబ్ చేతుల మీదుగా గురువారం వారి కార్యాలయంలో చిన్నారి తల్లిదండ్రులకు 25,000 రూపాయల చెక్ రూపం లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఏడాది వయసుగల పాపకు ఇలా జరగడం బాధాకర విషయం అని, త్వరగా కోలుకోవాలని ఆ అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మైనార్టీ నేతలు మాట్లాడుతూ ఆఫియా తండ్రి దాదా ఖలీందర్ నిరుపేద కుటుంబానికి చెందినవాడని, ఎలక్ట్రిషన్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, ఇలా జరగడం దురదృష్టంకారం, దాతలు ఎవరైనా సహాయ సహకారాలు అందించాలని, చిన్న పాప త్వరగా కోలుకోవాలని అల్లాహ్కు ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ అబ్బాస్,షౌకత్, జేమ్ బాషా,అంజు,జీలన్,షాబీర్,జాకిర్, బాబాజీ, నిజాం, షాకీర్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన అత్రం సుగుణ



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 30.
పద్మశ్రీ అవార్డు ఎంపిక నేపథ్యంలో గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ ఖండించారు. గురువారం ఉట్నూర్ లో మీడియాతో మాట్లాడుతూ గద్దర్ పదవుల కోసమే డబ్బుల కోసమే అవార్డుల కోసమే తన జీవితాన్ని పడంగా పెట్టి పని చేయలేదని తెలంగాణ కోసం పీడిత పేద ప్రజల కోసం అణగారిన వర్గాలు మహిళల కోసం గద్దర్ పోరాడాలని గుర్తుచేస్తూ తెలిపారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో అతని గొంతుతో ఏర్పడిన ఎంతో మంది యువతలో తెలంగాణ ఉద్యమ పోరాటం ఏర్పడిందని వారు అన్నారు.

# సీరోల్: సారాయి స్థావరాలపై దాడులు.. ఆరుగురిపై కేసు నమోదు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 30
మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలోని రేకుల తండా, తునికి చెట్టు తండా, వస్రం తండా, గుజిలీ తండా తండాల్లో గురువారం సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. 600లీటర్ల బెల్లం పానకాన్ని, 30లీటర్ల సారాయిని ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐలు నాగేశ్వరరావు, నీరజ, ఎస్ఐలు చంద్రశేఖర్, మౌనిక, కిరీటి, సీరోల్ ఎస్ఐ నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం ఇస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన




ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 30
సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ ఉట్నూర్ మండల నాయకులు కాటం రమేష్ ఆలపించారు. అధికారంలోనికి వచ్చిన 425 రోజులు పూర్తయినప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఖండిస్తూ గురువారం గాంధీ చిత్రపటానికి బిఆర్ఎస్ నేతలు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధరణి రాజేష్. సలీముద్దీన్. కేంద్రీ రమేష్. దావుల రమేష్. సత్తన్న. ఖదీర్. భూమన్న. రాథోడ్ అన్వేష్. పాండురంగ్. గిరి నాయక్.సురేష్. పడిదం శ్రీకాంత్. అంజద్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా..

## చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన చొప్పదండి కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారత దేశానికి గాంధీ గారు అహింస అనే ఆయుధంతో కూడా స్వాతంత్ర్యం సాదించుకోవచ్చని నిరూపించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. దేశంలో స్వేచ్ఛా వాయువులను ప్రసాదించిన గాంధీ గారిని భావితరాలకు వారి త్యాగాన్ని, వారి సందేశాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram